www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 32 సంచిక : 145 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | Sunday, September,13, 2026 | పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## అధికార పిరమిడ్‌ను

# బద్దలుకొట్టాలి..

## ప్రపంచ పాలనలో 'గ్లోబల్ సౌత్' వాటా పెరగాలి..

### - బ్రిక్స్ వేదికగా ప్రధాని మోదీ

- ప్రపంచ పాలనలో గ్లోబల్ సౌత్ దేశాలకు కీలక పాత్ర దక్కాలని స్పష్టీకరణ
- అధికారాల పిరమిడ్‌ను భాగస్వామ్య వేదికగా మార్చాలని పిలుపు
- బ్రిక్స్ సంస్కరణల కోసం మూడు స్తంభాలతో రోడ్‌మ్యాప్ ప్రతిపాదన
- ఏకాభిప్రాయంతోనే ముందుకు వెళతామని, ఎవరికీ వ్యతిరేకం కాదని ఉద్ఘాటన



**న్యూఢిల్లీ,సెప్టెంబర్,12:**
బ్రిక్స్‌శిఖరాగ్ర సమావేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం న్యూఢిల్లీలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వృద్ధికి చోదకశక్తులుగా ఉన్నదేశాలకు ప్రపంచ పాలనలో మరింతకీలక పాత్ర దక్కాలని, ఏకాభిప్రాయంతోనే బ్రిక్స్ కూటమి ముందుకు సాగుతుందని, ఏ దేశానికీ వ్యతిరేకంగా పనిచేయదని స్పష్టం చేశారు. ప్రారంభోపన్యాసంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రస్తుతం అనేక అంతర్జాతీయ సంస్థలలో గ్లోబల్ సౌత్ దేశాలు ముందు వరుసలో ఉంటున్నప్పటికీ, నిర్ణయాధికారంలో మాత్రం వెనుకబడే ఉన్నాయని ఆవేదవ్యక్తం చేశారు. ఈ 'అధికారాల పిరమిడ్'ను ప్రతిదేశానికీ గళం వినిపించే, ప్రతి సభ్యునికీ భాగస్వామ్యం ఉండే 'భాగస్వామ్య వేదిక'గా మార్చాలని పిలుపునిచ్చారు. మానవాళి పురోగతేదీనికి కేంద్రంగాఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధన కోసం బ్రిక్స్‌సంస్కరణల రోడ్‌మ్యాప్‌ను రూపొందించాల ని మోదీ ప్రతిపాదించారు. ప్రాతినిధ్యం, ప్రతిస్పందన, నియమ-నిర్మాణంఅనే మూడు స్తంభాలపై ఈ రోడ్‌మ్యాప్ దృష్టి సారించాలని సూచించారు. ప్రాతినిధ్యం గురించి వివరిస్తూ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్‌ఎస్‌సీ) లో సంస్కరణలను ఇకపైవాయిదా వేయరాదని, స్పష్టమై నకాలపరిమితితో కూడిన లక్ష్యాలతో చర్చలు జరగాలని ఆయన నొక్కిచెప్పారు. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలలో ఓటింగ్‌హక్కులు, నాయకత్వ పాత్రలు, విధాన ప్రాధాన్యతలను కూడా ప్రస్తుత ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. గత20 ఏళ్లలో బ్రిక్స్‌కూటమి ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరు చుకుందని ప్రధానిమోదీ అన్నారు.
సభ్య దేశాలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ, ఏకాభి ప్రాయంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. "మేముఎవరికీ వ్యతిరేకంకాదు. ప్రతి ఒక్కరినీకలుపు కునిముందుకు వెళ్లే విధానంతోనే పనిచేస్తాం"అనిఆయ నస్పష్టంచేశారు. భారత్‌అధ్యక్షతన స్థితిస్థాపకత,ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఈ అజెండాను సామాన్య ప్రజలతో అనుసంధా నం చేసేందుకు దేశవ్యాప్తంగా దాదాపు 30నగరాల్లో 350కి పైగా సమావేశాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు.

## తెలంగాణలో ఆగని వానలు.. మరో వారం పాటు

# వర్ష సూచన



**హైదరాబాద్,సెప్టెంబర్,12:**
తెలంగాణలో వర్షాల ఉద్ధృతి ఇప్పట్లో తగ్గే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా మరోవారం రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న 24 గంటల్లో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ములుగు, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, ఆదిలాబాద్, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వీటితో పాటు నల్గొండ,నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట,సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలోనూ మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. వర్షాల నేపథ్యంలో ఉష్ణోగ్రతలు తగ్గడం, గాలిలో తేమ శాతం పెరగడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రజారోగ్య శాఖ హెచ్చరించింది.



## గణేశ్ ఉత్సవాలకు ఎలాంటి

# ఆటంకం కలగకూడదు

### - సీఎం రేవంత్ ఆదేశం..

**హైదరాబాద్,సెప్టెంబర్,12:**
హైదరాబాద్: భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయా లని సంబంధిత అధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పండుగ వేళఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఏచిన్న ఇబ్బంది కలగకుండా సహాయ సహకారాలు అందించాలన్నారు. హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవాలపైశాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీగణేశ్, జీహెచ్‌ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ,హైడ్రా కమిషనర్, పోలీసు ఉన్నతాధికారులు,అధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులుహాజరయ్యారు. పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలి. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి. పండుగ వేళ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్తవహించాలి అని పేర్కొన్నారు.

# విదేశీ మారక నిల్వల్లో భారత్ సరికొత్త రికార్డు..

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,12:**
భారతదేశ ఆర్థిక వ్యవస్థ మరో కీలక మైలురాయిని అందుకుంది. ఆర్బీఐ చేపట్టిన ప్రత్యేక పథకం కారణంగా దేశంలోకి డాలర్ల ప్రవాహం రికార్డు స్థాయిలో పెరగడంతో, విదేశీ మారక నిల్వలు (ఫారెక్స్ రిజర్వ్) ఆల్-టైమ్ గరిష్ఠానికి చేరాయి. దీంతో ఫారెక్స్ నిల్వలు కలిగినదేశాల జాబితాలో రష్యాను అధిగమించి భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థానానికి ఎగబాకింది. 'బ్లూమ్‌బర్గ్' డేటాప్రకారం.. సెప్టెంబర్ 4తో ముగిసిన వారంలో భారత ఫారెక్స్ నిల్వలు ఏకంగా 44.9 బిలియన్ డాలర్లు పెరిగి,785.7 బిలియన్ డాలర్ల (సుమారురూ.75,07,796 కోట్లు) రికార్డు స్థాయికి చేరాయి. ఈభారీపెరుగుదలతో ఇప్పటివరకు నాలుగో స్థానంలో ఉన్న రష్యాను భారత్ వెనక్కి నెట్టింది. ప్రస్తుతం ఈ జాబితాలో చైనా, జపాన్, స్విట్జర్లాండ్ మాత్రమే భారత్‌కంటే ముందున్నాయి. ఆర్బీఐ ఈ ఏడాది జూన్ 8న ప్రవేశపెట్టిన ఫారెన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (బ్యాంక్)డిపాజిట్ల స్పెషల్ స్వాప్ పథకానికి అనూహ్య స్పందన లభించడమే ఈ డాలర్ల వరదకు ప్రధాన కారణంగా నిలిచింది. ఈ పథకం ద్వారా కేవలం 11వారాల్లోనే దేశంలోకి 73బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. ఈ పథకాన్ని సెప్టెంబర్ 30కి బదులుగా ఆగస్టు 31నే ముగించింది.
2.59 బిలియన్ డాలర్లు తగ్గినా, డాలర్ల ప్రవాహం అధికంగా ఉండటంతో మొత్తం నిల్వలు భారీగా పెరిగాయి. విదేశీ మారక నిల్వలు ఇంత భారీగా పెరగడం దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు సంకేతమని, ఇది రూపాయి విలువలో హెచ్చుతగ్గులు వచ్చినప్పుడు స్థిరీకరిం చేందుకు ఆర్బీఐకి మరింత బలాన్ని ఇస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# భారత్‌కు కీలక దౌత్య విజయం.. న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం




**న్యూఢిల్లీ,సెప్టెంబర్,12:**
భారత్ ఆతిథ్యంగాజరుగుతున్న బ్రిక్స్ సదస్సు వేళ భారత్‌కు దౌత్య పరంగా కీలక విజయం లభించింది. 18వబ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో సభ్యదేశాలన్నీ లి" న్యూఢిల్లీ డిక్లరేషన్"కు ఏకగ్రీవంగా ఆమోదంతెలిపాయి. గతంలో పశ్చిమాసియా యుద్ధంపై విభేదాల కారణంగా విదేశాంగ మంత్రుల సమావేశంలో ఉమ్మడి ప్రకటన వెలువడకపోయినా, ఈసారి నాయకుల స్థాయిలో ఏకాభిప్రాయం వెలువడనుంది. న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో అత్యంత ప్రధాన సందేశంగా "సంభాషణ,దౌత్యం ద్వారానే వివాదాలకు పరిష్కారం" అనే సూత్రాన్ని పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా సంక్షోభం వంటి అంతర్జాతీయ ఘర్షణల నేపథ్యంలో ఇదే భారత్ నిరంతరం చెబుతున్న వైఖరిని ప్రధాని మోదీ పదేపదే స్పష్టం చేస్తున్నారు. ఈనేపథ్యంలో కీలక ప్రకటన వెలువడింది. అంతర్జాతీయ వివాదాలకు యుద్ధం కంటే చర్చలు, దౌత్యమే పరిష్కార మార్గమని స్పష్టం. ఉగ్రవాదాన్ని అన్ని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సహాప్రపంచ పాలనా వ్యవస్థల్లో సమగ్ర సం స్కరణలకు మద్దతు. అభివృద్ధిచెందుతున్న దేశాలకు అంతర్జాతీయ నిర్ణయాల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, డిజిటల్ సహకారం, ప్రత్యామ్నాయ చెల్లింపు వ్యవస్థలపై సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే నిర్ణయం. బ్రిక్స్ విస్తరణ తర్వాత ఇరాన్--యూఏఈ వంటి విభేదాలున్న దేశాలను ఒకే ప్రకటనపై ఏకాభిప్రాయానికి తీసుకురావడం భారత్ అధ్యక్షతకు పెద్ద పరీక్షగా నిలిచింది.

## రెవెన్యూ శాఖలో బీఆర్ఎస్ చేసిన

# విధ్వంసం చిన్నది కాదు..

### - అసెంబ్లీలో 22-ఏపై చర్చలో పొంగులేటి..



**హైదరాబాద్,సెప్టెంబర్,12:**
ప్రభుత్వ భూములను పరిరక్షించడం మా బాధ్యత అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధరణి పోర్టల్ అడ్డుపెట్టుకుని గత పాలకులు లక్షలాది ఎకరాలు చెరబట్టారని ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా వాళ్ల బండారం బయటపడుతుందని తప్పించుకుతిరుగుతున్నారని మండిపడ్డారు. 22-ఏ నిషేధిత భూముల అంశంపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. చర్చను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. పోరాడి సాధించుకున్న తెలంగాణను స్వప్రయోజనాల కోసం వాడుకున్నారని పదేళ్లలో కేసీఆర్ కుటుంబం వాళ్ల బంధువులు మాత్రమే బాగుపడ్డారని విమర్శించారు. కేసీఆర్ రెండో సారి ప్రభుత్వంలో రెవెన్యూ శాఖను పూర్తిగా తనవద్దే ఉంచుకున్నారు. రెవెన్యూ శాఖను తనవద్దే ఉంచుకుని భూముల అక్రమాలకు పాల్పడ్డారనిదుయ్యబట్టారు. భూములు కొల్లగొట్టేందుకే ధరణిని వాడుకున్నారని రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాలను తమ సొంత ఆస్తిలా గత పాలకులు భావించారని ఆరోపించారు. ధరణి పోర్టల్ నిర్వహణను దివాళా తీసిన విదేశీ సంస్థకు అప్పగించారు. ధరణి పోర్టర్ ను గుప్పిట్లో పెట్టుకుని అర్ధరాత్రి వేళ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని ధరణి కారణంగా అనేక మంది రైతులు, భూయజమానులు అనేక ఇబ్బందులు పడ్డారని పరిష్కారం దొరకక ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. రెవెన్యూ శాఖలో బీఆర్ఎస్ చేసిన విధ్వంసం చిన్నది కాదని 55 మాడ్యూల్స్ తో ధరణిని తీసుకువచ్చి పేదలకు ఇబ్బంది పెట్టారన్నారు. భూములుఆన్ లైన్ చేసే సమయంలో అనేక తప్పిదాలు జరిగాయన్నారు. ధరణి పోర్టల్ లో తప్పుల నమోదు వల్ల వందల సంఖ్యలో రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ధరణిపోర్టల్‌కు లాక్ అనే సిస్టమ్ పెట్టి.. అందరి భూములపై నిఘా పెట్టారని ఒకరిద్దరు వీఆర్వోలు వాళ్ల మాట వినలేదని రాత్రికి రాత్రే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలను రద్దు చేశారన్నారు. ప్రత్యామ్నాయం చూపకుండా వీఆర్వో,వీఆర్ఏలను రద్దుచేసి గ్రామ స్థాయిలో రెవెన్యూ పర్యవేక్షణ లేకుండా చేశారన్నారు.

# ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్.. వైద్య సేవల్లో కొత్త అధ్యాయం




**విజయవాడ, సెప్టెంబర్ 12:**
ఆంధ్రప్రదేశ్‌లో వైద్యానికి సంబంధించిన మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా 10 క్రిటికల్ కేర్ బ్లాకులు,12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా వర్చువల్‌గా ప్రారంభించారు. విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసిఈ ప్రాజెక్టులను ప్రారంభించారు. మొత్తం రూ.249 కోట్ల వ్యయంతో 22 వైద్య ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా500 క్రిటికల్ కేర్ బెడ్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఈ క్రిటికల్ కేర్ యూనిట్లలో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్ సదుపాయాలతో పాటు కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాల జీ, న్యూరోసర్జరీ వంటి కీలక వైద్య విభాగాల సేవలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర వైద్యం మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ సదుపాయాలను ఏ ర్పాటుచేశారు. అత్యాధునిక వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లా ల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు ఈ ప్రాజెక్టులు దోహదపడనున్నాయి.

## పనులు కావాలన్నప్పుడు పిలుపు.. పూర్తయ్యాక గుర్తింపుకే మంగళం..
## సాగర్ రెసిడెన్సీ కాలనీలో ఫౌండేషన్ స్టోన్ తొలగింపుపై తీవ్ర విమర్శలు..





తుర్కయంజాల్, సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్)ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్ డివిజన్ సాగర్ రెసిడెన్సీ కాలనీలో అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫౌండేషన్ స్టోన్‌ను తొలగించడంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టిన అభివృద్ధి పనులకు సహకరిం చిన నాయకుల కృషిని గుర్తించకుండా, పనులు పూర్తయిన అనంతరం ఫౌండేషన్ స్టోన్‌ను తొలగించడం చర్చనీయాంశంగా మారింది.కాలనీ అభివృద్ధికి మాజీ ఎంపీ కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి సహకరించిన విషయాన్ని పలువురు స్థానికులు గుర్తుచేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకొచ్చి అభివృద్ధి పనులకు సహకరించిన వారి కృషికి గుర్తుగా ఏర్పాటు చేసిన ఫౌండేషన్ స్టోన్‌ను తొలగించడం సమంజసం కాదని వారు అభిప్రాయపడుతున్నారు. రాజకీయంగా ఎవరి అభిప్రాయాలు వారికి ఉన్నప్పటికీ, ప్రజల కోసం జరిగిన అభివృద్ధి పనులను గౌరవించడం, అందుకు సహకరించిన వారి కృషిని గుర్తించడం ప్రజాస్వామ్య సంప్రదాయంలో భాగమని స్థానికులు పేర్కొంటున్నారు. రాజకీయాలు మారినప్పుడల్లా గతంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన గుర్తులను తొలగించడం సరైన పద్ధతి కాదని ప్రజలు అంటున్నారు.అభివృద్ధి పనుల ద్వారా ప్రయోజనం పొందిన ఆ పనులకు సహకరించిన వారి కృషిని విస్మరించడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఫౌండేషన్ స్టోన్‌ను తొలగించినంత మాత్రాన కాలనీకి జరిగిన అభివృద్ధిని, దాని వెనుక ఉన్న కృషిని చెరిపేయలేరని వారు వ్యాఖ్యానిస్తున్నారు.ఈ ఫౌండేషన్ స్టోన్‌ను ఎందుకు తొలగించాల్సి వచ్చిందనే అంశంపై సంబంధిత కాలనీ ప్రతినిధులు, బాధ్యులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అభివృద్ధి పనుల విషయంలో పరస్పర గౌరవం, పారదర్శకత పాటించాలని వారు సూచిస్తున్నారు.

## పంచముఖి హనుమాన్ మందిరం నూతన షెడ్ ప్రారంభం
## ఆలయ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నా.. ఆడే గజేందర్





బోథ్:ప్రజాదర్బార్ సెప్టెంబర్ 12 బోథ్ పట్టణ కేంద్రంలోని హనుమాన్ గల్లీలో ఉన్న పంచముఖి హనుమాన్ మందిరంలో నూతనంగా నిర్మించిన షెడ్‌ను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ప్రారంభించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన షెడ్‌ను ప్రారంభించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ--మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఈ నూతన షెడ్ భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆడే గజేందర్ అన్నారు.ఆలయ అభివృద్ధికి స్థానికులు, ఆలయ కమిటీ సభ్యులు చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఇలాంటి నిర్మాణాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.పంచముఖి హనుమాన్ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ ప్రాంగణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు భక్తులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.నూతన షెడ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం తో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఆడే గజేందర్‌ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో బోథ్‌బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ఎస్సీ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడె ంట్ మహేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ సింగ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాస్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, ఆత్మ డైరెక్టర్ రహిమొద్దీన్, అబుదు, డీసీసీ కార్యదర్శి వినయ్, నక్కలవాడ సర్పంచ్ నవీన్,నాయకులు సాయన్న, అనిల్, నాగేందర్, సంజీవ్, సద్దాం, అలీం, మౌలానా,రమణతో పాటు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వీరమ నాయిని చెరువుకు
## సాగునీరు అందించాలని ఆర్డీఓ ఆఫీస్ ముందు ధర్నా



.కొల్లాపూర్ సెప్టెంబర్ 12( ప్రజా దర్బార్) కొల్లాపూర్ మండల ఎండబెట్ల గ్రామ పరిధిలోని వీరమనాయిని చెరువుకు సాగు అందించాలని, నీళు లేక పంటలు ఎండిపోతున్న అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి ఎల్లేని సుధాకర్ రావు ఆధ్వర్యంలో .నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయాన్ని రైతులతో కలసి బీజేపీ నేతలు ధర్నా నిర్వహించి ఆఫీసును ముట్టడించారు. ఏన్మనబెట్ల గ్రామంలోని వీరమనాయిని చెరువుకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. సింగోటం శ్రీవారి సముద్రం రిజర్వాయర్ నుంచి సాగు, త్రాగు నీరు ఇవ్వాలని రైతులు ఆందోళనకు దిగారు. ఉదయం 11 గంటల నుంచి సాయంకాలం 6 గంటల వరకు ఆర్డీఓ కార్యాలయం ముందు టెంట్ వేసుకొని బైఠాయించారు. అధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేదే లేదని బీజేపీ నేత ఎల్లేని సుధాకర్ రావు బైఠాయించారు. పోలీసులు చేరుకొని ఆందోళనను అడ్డుకునే ప్రయత్నం చేశారు, రైతులు, బీజేపీ నేతలు తప్పికొట్టి టెంట్ వేసుకొని ఆందోళన చేపట్టారు. కార్యాలయం ముందు టెంట్ వేసుకునే క్రమంలో రైతులకు, బీజేపీ నేతలు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. కొంతసేపు తోపులాట, ఉద్రిక్తత నెలకొంది. శాంతియుతంగా ఆందోళన చేస్తే అడ్డుకోవడం ఏమిటని ఎల్లేని సుధాకర్ రావు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. అధికారులు హామీ ఇవ్వకపోతే ఆర్డీఓ ను వదిలిపెట్టే ముచ్చట లేదని తెగేసి చెప్పారు. వీరమనాయిని చెరువుకు సాగునీరు అందిస్తే మూడు గ్రామాల రైతులకు సాగు, త్రాగు నీరు అందుతుందని, పంటలు సస్యశ్యామలంగా పండించుకోవచ్చు అన్నారు. మంజూరైన కాల్వను రద్దు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఆర్డీఓ బన్సీలాల్ ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించడంతో హుటాహుటిన బీమా ప్రాజెక్ట్ ఏ. ఈ కిషోర్ వచ్చి భీమా నుంచి పరిశీలనలో ఉందని చెప్పడంతో రైతులు ఒప్పుకోలేదు, భీమా కాల్వనుంచి మాకు నీరు రావటం కష్టమని, 8వందల మీటర్లు ఉన్న ఎంజికెఎల్ఐ నుంచి సాగు అందించాలని పట్టుపట్టారు. చేసేది ఏమిలేక ఎంజికెఎల్ఐ ఈ.ఈ లోకి లాల్ వచ్చిన వినకపోవడంతో 15 రోజులలో గ్రామంలో పర్యటించి ఇరిగేషన్ అధికారులు హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని ఎల్లేని సుధాకర్ రావు అధికారులకు తెలిపారు. ఆర్డీఓ, ఇరిగేషన్ అధికారులు హామీ ఇవ్వడంతో విరమిస్తూ 15రోజులలో పర్యటించకపోతే పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## కుల వివక్షకు తావు లేని రాజకీయ సంస్కృతిని నెలకొల్పాలి
### దళితుల పట్ల వివక్ష తగదుం-మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్





కొల్చారం, సెప్టెంబర్ 12:( ప్రజా దర్బార్) దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు. శనివారం నాడు మెదక్ జిల్లామండల కేంద్రమైన కొల్చారంలో దళితుల ఆత్మగౌరవం, రాజ్యాంగ గౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ఎస్ ఐ మహమ్మద్ మొహీనుద్దీన్ కు బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ. ఒక దళిత స్పీకర్ ను అవమానించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. దళితులను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వారిని రాజకీయ పదవుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. నాడుదళితులను ముఖ్యమంత్రి చేస్తామని మోసం చేసింది బి ఆర్ఎస్ పార్టీ అని ఇప్పుడు అదే పార్టీ నాయకులు దళితుల ఆత్మగౌరవం దెబ్బతినేలా దుర్భాషలాడుతున్నారని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు దేవన్న గారి శేఖర్, మధుసూదన్ రెడ్డి, నెల్లి సంగమేశ్వర్, నాయకులు ఎల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, బందెల సామెల్, మన్నె శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, ముత్యం గారి గోవర్ధన్, ఆశన్న గారి శ్రీశైలం, కుమార్ గౌడ్, వెంకట్ గౌడ్, శ్రీరాములు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రమశిక్షణతో నిరంతరం సాధన చేస్తే
## ఉన్నత స్థాయికి ఎదగవచ్చు కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్



కల్వకుర్తి సెప్టెంబర్ 12( ప్రజా దర్బార్) 12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్--2026 పోటీల నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 500 మందికి పైగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు. ఈ జిల్లాస్థాయి సెలక్షన్స్‌ను కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్, కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ రామచంద్రారెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త భీమ్ రెడ్డిలు సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్ మాట్లాడుతూ, తన తండ్రి ఆటో డ్రైవర్‌గా పనిచేసేవారని, తమది సాధారణ కుటుంబ నేపథ్యమని తెలిపారు. తాను పాఠశాల దశలో వాలీబాల్ క్రీడాకారుడిగా ఉన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. క్రీడలు కేవలంశారీరకదృఢత్వానికే కాకుండా జీవితంలో ముందుకు సాగేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులు క్రీడల్లో రాణించడం ద్వారా స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. క్రీడాకారులు చిన్న వయసు నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమం తప్పకుండా సాధన చేస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి విజయాలు సాధించవచ్చని భీమ్ కుమార్ అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి జిల్లాస్థాయి సెలక్షన్స్‌ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లాలోని క్రీడాకారులకు మెరుగైన వేదిక కల్పించేందుకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణతో, పట్టుదలతో నిరంతరం సాధన చేస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. సెలక్షన్స్‌లో పాల్గొన్న క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, పీడీలు ప్రసాద్, ప్రకాష్, షంషీర్ అలీ, నారాయణ, రాజేందర్, పీడీలు భారతి, రాధిక, సురేఖ, లలిత, తిరుపతమ్మ, సరస్వతి, కవిత, సైదులు, విజయ, స్వేరోస్ నాయకులు పోలే చంద్రశేఖర్, క్రీడాకారుల తల్లిదండ్రులు జైపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు, మాజీ క్రీడాకారులు, కోచ్‌లు, పీఈటీలు, పీడీలు, అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై జిల్లాస్థాయి సెలక్షన్స్‌ను విజయవంతం చేశారు.

## వ్యవసాయానికి 18 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వాలి
## లేనిపక్షంలో అన్నదాతల పక్షాన బిజెపి పోరుబాట
### -బీజేపీ జిల్లా అధ్యక్షులు, దినేష్ పటేల్ కులాచారి



నిజామాబాద్ సెప్టెంబర్12: ప్రజాదర్బార్ ప్రతినిధి: జిల్లాలో వ్యవసాయ రంగానికి లో-వోల్టేజ్ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా రోజుకు 18 గంటల పాటు సరఫరా చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఎస్ ఈ ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా రైతాంగం సుమారు 2.5 లక్షల వ్యవసాయ పంపుసెట్ల కింద దాదాపు 6 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారని తెలిపారు. అయితే ప్రభుత్వం రైతులకు అవసరమైన విద్యుత్‌ను అందించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న అరకొర 7 నుంచి 8 గంటల కరెంట్ కూడా లో-వోల్టేజీతో వస్తుండటంతో వ్యవసాయ బోర్ల మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పంటలకు సకాలంలో నీరందక అన్నదాతలు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఎలాంటి లో-వోల్టేజీ, సరఫరా అంతరాయాలు లేకుండా రోజుకు 18 గంటల నాణ్యమైన కరెంట్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కార్ లక్ష్మీనారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, తిరుపతిరెడ్డి, గంగారెడ్డి, కర్క గంగారెడ్డి, తోట చిన్నయ్య, రాజేశ్వర్ రెడ్డి, అన్నం గోపి, పద్మా రెడ్డి, జగన్ రెడ్డి, ఆనంద్, శంకర్ రెడ్డి, నాయిడి రాజన్న, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు నిర్వహించే దమ్ము కాంగ్రెస్‌కు లేదు
## ప్రజా తీర్పును ఎదుర్కొనే భయంతోనే ఎన్నికలకు జాప్యం
### -సొసైటీ పదవుల్లాగే స్థానిక సంస్థల పదవులనూ నామినేట్ చేసుకోండి-
### బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. వైభవ్ రెడ్డి



చేవెళ్ల,సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్): ప్రజా తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను జాప్యం చేస్తోందని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. మల్గారి వైభవ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 1000 రోజులు గడుస్తున్నా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోందన్నారు.సర్పంచ్ ఎన్నికలను కూడా నిర్ణీత సమయంలో నిర్వహించకుండా ఏడాది పాటు జాప్యం చేశారని ఆరోపించారు.పార్టీ గుర్తుపై ఎన్నికలకు వెళితే ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరిస్తారనే భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలను ముందుకు తీసుకెళ్లడం లేదని ఆయన విమర్శించారు.ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగే ధైర్యం లేక ఎన్నికల విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.ఇటీవల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేక సొసైటీ పదవులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేసిన ప్రభుత్వం, ఇక ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులను కూడా అదే విధానంలో భర్తీ చేసుకోవాలని చూస్తున్నారా అంటూఎద్దేవా చేశారు.ప్రజల తీర్పును కోరే ధైర్యం లేకపోతే ఇక ఎన్నికలెందుకు అన్ని పదవులనూ నామినేషన్‌తోనే భర్తీ చేసుకోండి. మీ ఐదేళ్ల పదవీకాలం పూర్తయ్యే వరకు కొనసాగించండి. అవసరమైతే ముఖ్యమంత్రి పదవిని కూడా ఎన్నికలు లేకుండా నామినేషన్ పద్ధతిలోనే పెట్టుకోండి అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.స్థానిక సంస్థలు ప్రజా స్వామ్యానికి పునాదులని, ప్రజలు తమ ప్రతినిధులను స్వేచ్ఛగా ఎన్నుకునే హక్కును ప్రభుత్వం గౌరవించాలని స్పష్టం చేశారు.ఎన్నికలను నిరవధికంగా వాయిదా వేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ప్రతిని ధిత్వ వ్యవస్థ బలహీనపడుతుందని పేర్కొన్నారు.ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగే ధైర్యం లేని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలంటే ఎందుకంత భయమని ప్రశ్నిం చారు.ఇకనైనా కాలయాపనకు స్వస్తి పలికి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు తమ ప్రతినిధులను ఎన్నుకునే రాజ్యాంగబద్ధమైన హక్కును కల్పించాలని కోరారు.

## మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం..
## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం:సీఐ రంగకృష్ణ




నర్సాపూర్,సెప్టెంబర్ 12 ( ప్రజాదర్బార్ )ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని నర్సాపూర్ ఎస్సై రంగకృష్ణ అన్నారు. రంగుల వినాయకులు వద్దు ,మట్టి వినాయకులే ముద్దు అంటూ నర్సాపూర్ పట్టణంలోని 1వ వార్డు హనుమంతపూర్ లో ఉన్న గిరిదీపం పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాఠశాల నుంచి ప్రారంభమై ప్రధాన రోడ్డు గుండా పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. మట్టి వినాయకులను ఏర్పాటుచేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని గిరిదీపం పాఠశాల విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించినందున విద్యార్థులను సీఐ రంగా కృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రసాయన రంగులతో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి వనరులకు కలిగే కాలుష్యాన్ని తగ్గించేందుకు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని చిన్న వయస్సు నుంచి పకృతి పట్ల బాధ్యతయుతమైన ఆలోచనలను పెంపొందించుకోవాలని సూచించారు.పాఠశాల డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మోసిన్, శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు



సుల్తానాబాద్, సెప్టెంబర్ 12(ప్రజా దర్బార్): పర్యావరణ పరిరక్షణలో భాగంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీకర కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. సొసైటీ బ్రాంచ్ మేనేజర్ అంతటి సంతోష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ అంతటి సంతోష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి ప్రకృతి పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. పర్యావరణ హితమైన కార్యక్రమాలను ప్రోత్సహించడంలో భాగంగానే ఖాతాదారులకు మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది మానస, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీయే రాజమార్గం... న్యాయమూర్తి ఎం. హేమలత

నర్సాపూర్ - ప్రజాదర్బార్ రాజీయే రాజమార్గం అని నర్సాపూర్ న్యాయమూర్తి జూనియర్ సివిల్ జడ్జి, కం నర్సాపూర్ మండల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం. హేమలత అన్నారు. శనివారం జూనియర్ సివిల్ కోర్ట్ ఆవరణలో జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు లోక్ ఆదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హేమలత మాట్లాడుతూ.. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని అన్నారు. అదేవిధంగా రాజి చేయదగిన కేసుల్లో ఇరువర్గాలు పరస్పర సహకారంతో సమస్యలు పరిష్కరించుకొని స్నేహపూరిత భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆమె సూచించారు. రాజి చేయదగిన కేసులను రాజీ కుదుర్చుకోకపోవడం వలన సమయం, డబ్బు రెండు వృధా అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కోర్టు ఏ జి పి డి. శ్రీధర్ రెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్ గౌడ్, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ శాస్త్రుల మధుశ్రీశర్మ, లీగల్ సర్వీస్ న్యాయవాది కాట్రోత్ రాజునాయక్, కౌడిపల్లి ఎస్సైఅమరేందర్ రెడ్డి, చిలప్ చెడ్ ఎస్సై నర్సింలు, సీనియర్ న్యాయవాది ఆర్. శ్రీనివాస్ రెడ్డి, ఈ. సత్యనా రాయణ, సి. హెచ్. స్వ రూపరాణి, పి. సుధాకర్, న్యాయవాదులు నాగరాజు, జాట్రోత్ రవినాయక్, ఏ. సాయిరాం, బి. మానయ్య, నీలవేణి, కోర్టు సూపర్డెం ట్ ఎం. ఎల్. సూర్య ప్రకాష్, లీగల్ సర్వీస్ టైపిస్ట్ కం అసిస్టెంట్ కే. సుభాష్, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీస్ కోర్టుసిబ్బంది, కోర్టు పోలీస్ కానిస్టేబుల్స్, హరిబాబు గౌడ్, దిలీప్ గౌడ్, శ్రీనివాస్, ఆనంద్, కక్షిదారులు పాల్గొన్నారు.

# నాయనా వినాయక పూజకు వేళాయె బయలుదేరు నాయనా

**- కైలాసం నుంచి దిగివస్తున్నా.- వినాయక చవితి అంతా సిద్ధమేనా!- వినాయక చవితికి ముస్తాబవుతున్న గణనాథులు.- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు భలే డిమాండ్.- ఖర్చు పెరుగుతున్న లెక్కచేయని నిర్వాహకులు.-మట్టి విగ్రహాలను వినియోగించాలంటూ పర్యావరణ ప్రేమికులు.- ఊరు, వాడ సిద్ధమవుతున్న వినాయక మండపాలు.- ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్న భక్తజనం.-ఈ నేల 14 న వినాయక చవితి.**



కొత్తూరు, సెప్టెంబర్ 12 (ప్రజా దర్బార్): నాయనా వినాయక... పూజకు బయలుదేరు నాయనా అంటూ తల్లి పార్వతి దేవి వినాయకునికి తెలపడంతో అమ్మ భూలోకంలో పూజకులకు వెళ్లేందుకు నేను సిద్ధంగానే ఉన్నా అక్కడ నాకు అన్ని రకాల పూజలు ప్రసాదాలు సమర్పించి వారి కోరికలను ఎప్పటికప్పుడు తీరుస్తూనే ఉన్నాను.

కానీ కొందరు వినాయక మండపాల వద్ద భక్తి పాటలు పెట్టకుండా వేరే పాటలు పెడుతూ నన్ను ఇబ్బంది కలిగిస్తున్నారు. తొమ్మిది రోజుల పూజలు అయిపోయిన తర్వాత నిమజ్జనానికి వెళ్లేటప్పుడు డి జే లు పెట్టి మద్యం సేవించి నృత్యాలు చేస్తూ నన్ను ఇబ్బంది కలిగిస్తున్నారు. అంతలో పార్వతీదేవి నాయనా ఎవరు ఎన్ని చేసినా నిన్ను కొలిచే భక్తులకు నీవు ఎల్లప్పుడూ వారికి అండగా ఉండాలని అందరి కోరిక నాయనా.. అనగానే సరే అమ్మ ఇక నేను భూలోకానికి బయలుదేరితా నంటూ ఐ యాం కమింగ్ అని గణనాథుడు తన వాహనం అయినా ఎలుకపై భూలోకానికి బయలుదేరారు.

**-ప్రథమ పూజ.**

ఆయన పేరు చెప్పంది ఏ పూజ కూడా ప్రారంభం కాదు. ఆది దంపతులకు ప్రథమ సంతానమైన వినాయక చవితి కూడా భారతీయ ప్రజలకు తొలి పండుగ. ఈ మొదటి పండుగ వినాయక చవితిని ఘనంగా నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా ప్రజలు సిద్ధమవుతున్నారు. మహారాష్ట్రలో బాలగంగాధర్ తిలక్ జాతీయ భావాన్ని పెంపొందించేం



దుకు ప్రారంభించిన గణేష్ చతుర్థి ఉత్సవాలు కార్యక్రమం ఆదరణ పెరిగి మారు మూల గ్రామాలకు చేరుకున్నాయి. ఊరు,వాడ వినాయక మండపాలు సిద్ధమవుతున్నాయి.

ప్రత్యేక ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడవద్దని పర్యావరణవేత్తలు చెబుతున్నప్పటికీ ఆకర్షణీయంగా ఉండడంతో వాటికే డిమాండ్ అధికంగా ఉంది. కాగా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి (పిఓపి) వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నప్పటికీ తమకు మిగిలేది కొంచమేనని తయారీదారులు వాపోతున్నారు. అయితే ఇటీవల మట్టితో కూడా భారీ గణనాథుల విగ్రహాలు తయారీ ప్రారంభం కావడం మంచి పరిణామం అని పర్యావరణ ప్రేమికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**-గణనాథుడు అంటే అందరికీ ఇష్టమే.**

గణనాథుడు అంటే చిన్న, పెద్ద అందరికీ ఇష్టమే వినాయక చవితి పండుగను ఇంటిల్లిపాది ఆనందో త్సవాలతో జరుపుకోవడం రివాజే. వినాయక చవితి పర్వదినాన్ని ప్రతి ఇంట జరుపుకోవడం హిందువులకు సంప్రదాయం. నవరాత్రి ఉత్సవాలు తొలుత మహారాష్ట్రలో నాడు స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపేందుకు స్వతంత్ర సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ పిలుపుమేరకు ప్రారంభమయ్యాయి. కాలక్రమేన దేశమంతట వ్యాప్తి చెందాయి. మొట్టమొదటిసారిగా కొత్తూరు మండలంలో ప్రముఖ పారిశ్రామికవేత్త భజరంగ్ సెట్ పరిశ్రామికివాడ విజయలక్ష్మి వద్ద వినాయకుని ఏర్పాటు చేశారు. దీంతో దాదాపు 40 సంవత్సరాలు నుంచి కొత్తూరు మండలంతో పాటు నియోజకవర్గంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. గణేష్ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు ప్రస్తుతం గ్రామ గ్రామంలో వీధి వీధిన జరుగుతున్నాయి. కుల, మతాలకు అతీతంగా అందరూ ఈ ఉత్సవాలలో పాల్గొంటూ గణనాధుని సేవించుకుంటూ మతసామరస్యాన్ని చాటి చెబుతూ ఆయన కృపకు పాత్రులవుతున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాలు పంచుకుంటూ ప్రజలు ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. వీధి వీధిలోను గణనాధుని విగ్రహాల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. యువత వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా మండపాల నిర్మాణంలో గణనాధుల తరలింపులో ఉత్సాహభరితంగా పాల్గొంటున్నారు. గణనాయకులను మండపాలకు తరలించే కార్యక్రమంలో భాగంగా జై బోలో గణేష్ మహరాజ్ కి జై... గణపతి బప్పా మోరియా.. అంటూ నినాదాలు చేసుకుంటూ పలు రకాల వాహనాలపై వినాయక ప్రతిమలను తమ ఊర్లకు కాలనీలకు తీసుకు వెళుతున్నారు. ప్రతిష్ట కోసం పలు ప్రాంతాల నుంచి తమ ప్రాంతానికి తరలివస్తున్న ఘననాధులకు ప్రత్యేకంగా డీజే, ఆటపాటలతో బాణా సంచాలతో ఆగమన్ అంటూ యువకులు స్వాగతం చెబుతూ ఇప్పటినుంచి వినాయక చవితి సంబరాలు జరుపుకుంటున్నారు. నిమజ్జనం కన్నా ఆగమనం పేరుతో చేస్తున్న ఈ స్వాగత కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తున్నాయి.

**-ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు భారీ డిమాండ్.**

వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమైన తొలినాళ్లలో మట్టితో చేసిన విగ్రహాలతోనే ఉత్సవాలు జరిగేవి. అయితే సినిమా సెట్టింగుల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పిఓపి వాడకం వచ్చిన తరువాత గణేష్ విగ్రహాలు కూడా పిఓపి తో తయారు చేయడం ప్రారంభమైంది. మట్టితో చేసిన విగ్రహాలను పోలిస్తే పీఓపీ తో తయారైన విగ్రహాలకు మరింత నాణ్యంగా ఉండడం ఫినిషింగ్ అద్భుతంగా ఉండడం విగ్రహాలు కూడా ఆకర్షణీయంగా ఉండడంతో అందరూ వాటిపైనే ముగ్గు చూపుతున్నారు. గణేష్ ఉత్సవాల అనంతరం ఆయా విగ్రహాలను తప్పనిసరిగా తమకు అందుబాటులో ఉన్న నీటి వనరులలో నిమజ్జనం చేయాల్సి ఉంటుంది. అయితే నిమజ్జనం అనంతరం మట్టి విగ్రహాలు సులువుగా కరిగిపోతుండగా పీఓపీ తో చేసిన విగ్రహాలు అంతా సామాన్యంగా కరగకుండా పర్యావరణానికి తీరని చేటు కలిగిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా మట్టి విగ్రహాల ఏర్పాటుకు పర్యావరణ ప్రేమికులు పిలుపునివ్వడం జరుగుతుంది.

**-ఇతర ప్రాంతాల నుంచి కూడా గణనాథులు రాక.**

వినాయక ఉత్సవాల నిర్వహణలో ప్రధాన పాత్ర యువతది వారు పోటీలు పడి మరీ తమ విగ్రహాలు బాగుందని పదిమంది చేత శభాష్ అనిపించుకోవాలని నిరంతరం కృషి చేస్తుంటారు. ఇందులో భాగంగా తాజాగా ఈ సంవత్సరం యువకులు హైదరాబాద్, చెన్నై, కలకత్తా ప్రాంతాల నుంచి కూడా ఆకర్షణీయమైన గణనాధుల విగ్రహాలను లక్షల రూపాయలు వెచ్చించి తీసుకొస్తుండడం గమనర్హం.

అయితే వినాయక చవితి పండుగలో వాడే 21 రకాల ఆకుపత్రి ప్రకృతి ప్రాధాన్యతను తెలియజేపేది. మనం కూడా పర్యావరణ హిత మట్టి వినాయకులతో వినాయక చవితిని జరుపుకుందామని ప్రకృతికి మేలు చేద్దామని పర్యావరణ వేత్తలు పిలుపునిస్తున్నారు. అందులో భాగంగా స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు అందించేందుకు సిద్ధమవుతుండడం గమనార్హం.

# ముస్లిం సంతుష్టీకరణ కోసమే రేవంత్ ప్రభుత్వం

**సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదు.**

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు,దినేష్ పటేల్ కులాచారి**



నిజామాబాద్ సెప్టెంబర్11: ప్రజా దర్బార్ ప్రతినిధి: నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ... తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల తరహాలోనే తెలంగాణలోనూ అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాల కోసమే సెప్టెంబర్ 17 వేడుకలను నిర్వహించకుండా చేస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి 'రేవంత్ ఉద్దీన్'లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రజాకార్ల హయాంలో సాగిన బలవంతపు మతమార్పిడులు, రామ్‌జీ గోండ్ సహా వెయ్యి మందిని ఉరితీసిన నిర్మల్ ఉదంతం, వల్లాలలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన పది మంది బడిపిల్లల హత్య, గుండ్రంపల్లి బావిలో 200 మందిని ఊచకోత కోసిన అకృత్యాలను ఆయన గుర్తుచేశారు. కొమురం భీమ్, దొడ్డి కొమరయ్య వంటి వీరుల త్యాగాలతో పాటు సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢ సంకల్పం, 'ఆపరేషన్ పోలో' సైనిక చర్యల ఫలితంగానే తెలంగాణ విముక్తి సాధించి భారతదేశంలో విలీనమైందన్నారు. రజాకార్లు, ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ అనే దుష్ట చతుష్టయం మరియు కుటుంబ పాలన నుంచి తెలంగాణకు పూర్తి విమోచన లభించాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరపాలని, హైదరాబాద్ నడిబొడ్డున సర్దార్ పటేల్ భారీ విగ్రహం, ప్రపంచస్థాయి మ్యూజియం ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాలో అమరుల స్మారక కేంద్రాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. భైరాన్‌పల్లి, పరకాల వంటి పోరాట గ్రామాల్లో స్మారక స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఈ చరిత్రను పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చాలని, విమోచన పోరాట ప్రాంతాలతో టూరిజం సర్క్యూట్ రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కార్ లక్ష్మీనారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, న్యాలం రాజు, పద్మరెడ్డి, బొబ్బిలి వేణు గోపాల్, పోతుల పురుషోత్తం, జగన్ రెడ్డి, ఆనంద్, శంకర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి కమిటీ సమావేశం

**...గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి ...గణేష్ మండపాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి ...నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్**

ఖానాపూర్ సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్) గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాల నిర్వహణపై ఈరోజు ఖానాపూర్‌లోని సీఎం రావు ఫంక్షన్ హాల్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పోలీసులు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గణేష్ ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి నిమజ్జనం పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గణేష్ మండపాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ఉత్సవ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు కూడా వారి అవసరాలను కూడా వివరించారు. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు పాటించాలని, నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులకు సహకరించాలని డీఎస్పీ శ్రీనివాస్ సూచించారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు



సహకరించాలని కోరారు. గణేష్ మండపాల వద్ద సిసి కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకోవాలి అని సూచించారు. ఈ సమావేశంలో నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్ తో పాటు, ఖానాపూర్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఖానాపూర్ ఎస్ఐ రాహుల్, కడెం ఎస్ఐ సాయి కుమార్, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నయా జమీందారులకు వ్యతిరేకంగా పోరాడాలి



సూర్యాపేట జిల్లా నాగారం ప్రజా దర్బార్ (సెప్టెంబర్ 12)నయా జమీందారులకు, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రంలో నాటి పోరాట యోధుల చిత్రపటాలకు పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లా డుతూ నాడు భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం, వెట్టి చాకిరి రద్దుకై జరిగిన చారిత్రాత్మక వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని అన్నారు. సాధారణ మహిళగా ఉన్న చాకలి ఐలమ్మ విసునూర్ దేశముఖు రామచంద్రారెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా నిలబడి పోరాడిందన్నారు. కడివెండిలో దొడ్డి కొమరయ్య అమ రత్వంతో తెలంగాణ పల్లెల్లో అగ్గి రాజు కొని సాయుధ పోరాటం ఉధృతమై దొరలను, భూస్వాములను జాకీర్దారులను తరిమికొట్టి వారి గడీలను భూస్థాపితం చేయడం జరిగిందన్నారు. నైజాం నిరంకుశ పాలన నుంచి ప్రజల్ని విముక్తి చేసి 3 వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను స్థాపించి 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని అన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నయా జమీందారు వ్యవస్థను ప్రోత్సహిస్తున్నదని చిన్న, సన్నకారు రైతుల నుంచి బలవంతంగా భూములను గుంజుకొని కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి, మండల కమిటీ సభ్యులు కడియం కుమార్, గుడిపూరి వెంకటేశ్వర్లు, బూర్గుల ప్రభాకర్, తంగెళ్ళ వెంకన్న, తంగేళ్ల సుదర్శన్‌రెడ్డి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలి :ఆర్డీవో కృష్ణవేణి




ములుగు సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచారదినాలను అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి సూచించారు. శనివారం ములుగు,మల్లంపల్లి, వెంకటాపురం మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారుల అందుబాటు, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులు, క్లెయిమ్స్, అభ్యంతరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయడంతోపాటు ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా బూత్ స్థాయి అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6, పేర్ల తొలగింపునకు ఫారం-7, వివరాల సవరణకు ఫారం-8 దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఓటర్ల నుంచి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ప్రత్యేక ప్రచార దినాల్లో బూత్ స్థాయి అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్లకు సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్. విజయభాస్కర్, ఆర్ఐ నగేష్, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ సాత్విక్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంట్లో చేయాలి

## రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్

మహబూబాబాద్ జిల్లా బ్యూరో కొమ్మనబోయిన యాకయ్య సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్): రైతు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం పార్లమెంటులో చేయాలని డిమాండుతో నవంబర్ 15 నుండి 18 వరకు నల్గొండ లో జరిగే అఖిలభారత రైతు మహాసభలు వేదిక కానున్నాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ వెల్లడించారు. తెలంగాణ రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా మహాసభలు శనివారం సారంపల్లి మల్లారెడ్డి నగర్ లో నీలకుర్తి సీతారాం రెడ్డి ప్రాంగణంలో గుణగంటి రాజన్న, నంబూరి మధు అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా రైతు సంఘం పతాకాన్ని సీనియర్ రైతు సంఘం నాయకులు మార్తినేని పాపారావు ఆవిష్కరించారు. ఈ మహాసభ ప్రారంభ సభలో సుదర్శన్ మాట్లాడుతూ ఇటీవల అమెరికా- భారత్ చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం దేశ స్వాతంత్రాన్ని సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉందని దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగ రక్షణ కోసం రైతు సంఘం నిరంతర ఉద్యమాలు కొనసాగిస్తుందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన సమరశీల పోరాటంలో సంఘం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. 440 రైతు సంఘాలను ఒక వేదిక మీదికి తీసుకొచ్చి ప్రభుత్వ విధానాలపై పోరాటాలను పెంచిందని ఈ పోరాటంలో 756 మంది రైతులు చనిపోయారని దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని తెలిపారు. రైతు ఉద్యమం విరమణ సందర్భంగా మోడీ ఇచ్చిన రాతపూర్వక హామీ అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం దొడ్డిదోవన ఈ నల్ల చట్టాలను అమలు చేయడం కోసం ప్రయత్నిస్తుందని అందులో భాగంగానే విద్యుత్ సవరణ చట్టం, ఎరువుల విధానం, పంటల భీమా చట్టం, నూతన నీటి విధానం తీసుకొని వచ్చి కార్పొరేట్లకు లాభం చేయడం కోసం ఇలాంటి చట్టాలను తీసుకొని వస్తుందని, దీనికి వ్యతిరేకంగా సంఘం పోరాటాలకు సన్నద్ధం అవుతుందని తెలిపారు. ఎరువులు, పురుగు మందుల ధరలు పెంచిన విధంగా రైతులు




పండించిన పంటలకు ధరలు పెరగడం లేదని దీనితో రైతుల ఆత్మహత్యలు బాగా పెరిగాయని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా అందడం లేదని, ధరణి స్థానంలో భూభారతి తీసుకొని వచ్చినప్పటికీ ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయిందని తెలిపారు. పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లకు సీలింగ్ పెట్టీ రైతు కు నష్టం చేస్తుంది అని తెలిపార్. యూరియా, పత్తి యాప్ ల పేరుతో రైతులను గోస పుచ్చుకుంటున్నారు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలని కోరారు. అఖిల భారత మహాసభల సందర్భంగా నవంబర్ 15 న నల్గొండలో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు ఈ సందర్భంగా తెలిపారు. ఈ మహాసభల జయప్రధానికి మహబూబాబాద్ జిల్లా కూడా తోడ్పాటును అందించి రైతాంగ ఉద్యమాలను ముందుకు తీసుకొని పోవాలని ఆయన కోరారు. మహాసభ సందర్భంగా జిల్లా కార్యక్రమాలను వేదికను కార్యదర్శి శెట్టి వెంకన్న ప్రవేశపెట్టారు ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, నల్లపు సుధాకర్, గడ్డిపాటి రాజారావు, బొబ్బల యాకోబు రెడ్డి, బొల్లం అశోక్, బొబ్బ వెంకట్ రెడ్డి, జక్కుల మల్లయ్య, దుడ్డేల రామమూర్తి, నక్క సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

## మండపాల నిర్వాహకులతో పోలీసుల సమన్వయ సమావేశం

మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి–డీజేలకు అనుమతి లేదు.. రాత్రి 10 గంటల వరకే స్పీకర్లు. –సోషల్ మీడియాలో వదంతులను నమ్మొద్దు.– జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మెదక్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 :(ప్రజా దర్బార్) గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మెదక్ టౌన్, మెదక్ రూరల్ సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్‌స్టేషన్లకు చెందిన గణేష్ మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల ఏర్పాటు, భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, శబ్ద కాలుష్యం, నిమజ్జనం తదితర అంశాలపై పోలీసు అధికారులు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మాట్లాడుతూ. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రతి గణేష్ మండపాన్ని పోలీసు శాఖ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని అనుమతి పొందాలని తెలిపారు. విగ్రహం ఎత్తు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. మండపాల వద్ద 24 గంటలూ కనీసం ముగ్గురు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూడాలని, భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. మండపాల వద్ద టపాకాయలు కాల్చరాదని స్పష్టం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధులు,




చిన్నారులు, విద్యార్థులు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని, మండపాల వద్ద డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలీసు అధికారులు సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని ఎస్పీ కోరారు. ఏదైనా సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా అవసరమైన ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, సందీప్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

కొల్చారం, సెప్టెంబర్ 12: ( ప్రజా దర్బార్ ) ఓటర్ జాబితా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ సూచించారు. శనివారం నాడు మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పోతం శెట్టిపల్లిలో నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపియన్ డే కార్యక్రమంలో భాగంగా మెదక్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కుల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అందిస్తున్న సేవలు, ఓటర్ల జాబితా పరిశీలన, ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న అభ్యంతరాలు, దరఖాస్తులు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో మ్యాపింగ్ కాని కేసులు (నో మాపింగ్ కేసెస్ ) ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించి, సంబంధిత రికార్డులను అధికారులు, సిబ్బందితో కలిసి ధృవీకరించారు. ఓటర్ల జాబితా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని,



ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక ఓటరు కంపియన్ డే సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు అవసరమైన సమాచారం, సహాయాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ ఉత్సవాల నిర్వహణపై సమన్వయ సమావేశం

## -శాంతియుతంగా,నిబంధనలకు అనుగుణంగా వేడుకలు నిర్వహించాలి



మోటకొండూరు,ప్రజాదర్బార్ సెప్టెంబర్ 12: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు మోటకొండూరు పోలీసుల ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. శనివారం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో రెవెన్యూ,విద్యుత్ శాఖల అధికారులు,గ్రామాల సర్పంచులు,గణేశ్ మండపాల నిర్వాహకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు,సీఐ శంకర్, ఎంఆర్ఓ,విద్యుత్ శాఖ ఏఈతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు,గణేశ్ మండపాల నిర్వాహకులు,సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గణేశ్ ఉత్సవాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,శాంతిభద్రతలు,విద్యుత్ భద్రత,ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు,నిర్వాహకులకు సూచనలు చేశారు. గణేశ్ మండపాల ఏర్పాటుకు ముందుగా సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలని,మండపాల వద్ద విద్యుత్ వైరింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్,అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. మండపాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా రాకపోకలకు మార్గం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా ఉత్సవాల సమయంలో డీజేలు,లౌడ్‌స్పీకర్ల వినియోగంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,ఇతరులకు అసౌకర్యం కలిగించే విధంగా శబ్ద కాలుష్యానికి పాల్పడరాదని అధికారులు స్పష్టం చేశారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులకు నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని కోరారు. ప్రతి గణేశ్ మండపం వద్ద నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని,ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. గ్రామాల్లో గణేశ్ ఉత్సవాలు సోదరభావంతో,ప్రశాంతంగా జరిగేలా ప్రజలు,నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలను నిర్వాహకులకు వివరించారు. కార్యక్రమాన్ని మోటకొండూరు ఎస్ఐ కుమారస్వామి సమన్వయంతో నిర్వహించారు.

# పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్

ముత్తారం,సెప్టెంబర్12(ప్రజాదర్బార్)అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు,ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయి. మంథని నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు పేదకుటుంబ సభ్యులు చనిపోతే అద్దె ఇంట్లో ఉంచలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు ముత్తారం మండల కేంద్రానికి చెందిన పట్టణానికి బొల్లం మల్లయ్య గోదావరిఖనిలో ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. శనివారం



మల్లయ్య కుటుంబసభ్యులను మాజీ వైస్ ఎంపీపీ,ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని,పేదోడి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ పుట్ట మదన్న నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు రవీందర్ రావు తెలిపారు. అనంతరం బొల్లం మల్లయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాలాంటి పేద కుటుంబాలకు ముక్తీ ఆశ్రమ ఏర్పాటుచేసిన పుట్ట మధుకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ముత్తారం మండల బీసీసీల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య,ముత్తారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రాగుల రవీందర్,సీనియర్ నాయకులు రాగుల రాజేశం పలువు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రవేట్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయ

# పురస్కారానికి సంధ్య బాబు ఎంపిక...

జోగులాంబ దూల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12,(ప్రజా దర్బార్ ):గద్వాల నియోజకవర్గ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కా రంబివిద్యార్థుల క్రీడా ప్రతిభ, క్రమశిక్షణకు చేసిన సేవలకు గుర్తింపుబిట్రస్మా ఆధ్వర్యంలో ప్రతిష్మాత్మక పురస్కారానికి ఎంపికబిఈ అవార్డు మరింత కష్టపడే శక్తినిచ్చింది”–సంధ్య బాబుఎర్రవల్లి మండల కేంద్రంలోని: ఎర్రవల్లి శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ స్కూల్ వ్యాయామ ఉపాధ్యా యుడు సంధ్య బాబుకు అరుదైన గౌరవం దక్కింది. ట్రస్మా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే జిల్లా ప్రైవేట్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కా రానికిఆ యనఎంపికయ్యారు. బివిద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు క్రమశిక్షణ, సమయ పాలన, మంచి నడవడిక, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పిస్తూ చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. బిఈ సందర్భంగా సంధ్య బాబు మాట్లాడుతూ..తనను ఎల్ల ప్పుడూ ప్రోత్సహిస్తూ వెన్నుదన్నుగా నిలిచిన పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి కి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి కి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు గద్వాల నియోజకవర్గం శాసనసభ్యులు




బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం తనకు ఎంతో గర్వంగా, అదృష్టంగా ఉందని, పురస్కారం తనలో మరింత బాధ్యతతో పాటు కష్టపడి పనిచేసే శక్తిని నింపిం దన్నారు. భవిష్యత్తులో విద్యార్థు ల క్రీడా ప్రతిభ, వ్యక్తిత్వ వికాసం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన ట్రస్మా పెద్దలకు, పాఠశాల యాజమా న్యానికి,తోటిఉపాధ్యాయులకు, విద్యార్థులకు సంధ్య బాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నేరాల నియంత్రణలో పోలీసుల పనితీరు భేష్..!

## -- హుస్నాబాద్ సీఐ, సిబ్బందిని,అభినందించిన సీపీ రష్మీ పెరుమాళ్

హుస్నాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్):సిద్దిపేట జిల్లా‘సీపీ కనెక్ట్’ ప్రోగ్రాం లో భాగంగా ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని సిద్దిపేట సీపీ రష్మి పెరుమాళ్ అభినందించారు.

గత కొంతకాలంగా హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడ మండల పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాలకు పాల్పడిన దొంగలను పట్టుకోవడంలో ప్రదర్శన కనబరిచిన, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన ‘సీపీ కనెక్ట్’ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. దొంగలను పట్టుకోవడంలో ప్రదర్శన కనబరిచిన,

శాంతిభద్రతల గత కొంతకాలంగా కోహెడ మండల పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాలకు ,పాల్పడుతున్న దొంగలను కొట్టుకోవడం లోఅద్భుతమైన

ప్రతిభ కనబరిచిన క్రింది పోలీసు సిబ్బందిని సీపీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కె.శ్రీధర్, హుస్నాబాద్ సీఐ, సంపత్, కోహెడ హెడ్ కానిస్టేబుల్,జి వేణు , కోహెడ కానిస్టేబుల్, లింగ స్వామి , హోమ్ గార్డును సి పి అభినందించారు.

# చిల్లేపల్లి బీసీ బాలికల గురుకుల పాఠశాల ముందు మురికి నీరుతో దుర్గంధం



సూర్యాపేట జిల్లా//నేరేడుచర్ల//ప్రజా దర్బార్ //నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావ్ పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీ ముందు డ్రైనేజీ కాలువ లేకపోవడం వల్ల దుర్గంధ మురికి నీళ్లు నిలిచి ఉండటంతో విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని పలువురు విమర్శించారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లిన నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. హాస్టల్ ముందు డ్రైనేజీకాలువ లేక మురుగునీరు నిలిచిపోతు ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో విద్యార్థులకు దోమలు బెడద తప్పటం లేదు. విద్యార్థులు,తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యంతోచెలగాటమాడుతున్నారని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్‌లోనే ఎక్కువ సమయం గడిపే విద్యార్థులు మురుగునీరు, దుర్వాసన, దోమల బెడదతో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభించే సమయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అధికారులు సమస్యను పట్టించుకోకపోవడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నిలిచిపోవడం వల్ల దోమలు పెరిగి విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. హాస్టల్ లో ఉన్న తమ పిల్లలను చూసేందుకు వచ్చే తల్లిదండ్రులకు హాస్టల్ ముందు మురుగునీరు, దుర్వాసన దర్శనమిస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థుల సంక్షేమం, పారిశుద్ధ్యంపై అధికారులు ఎన్నో మాటలు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని విమర్శిస్తున్నారు. హాస్టల్ ముందు నిలిచిన మురుగునీటిని వెంటనే తొలగించడంతో పాటు, భవిష్యత్తులో మురుగునీరు నిల్వ ఉండకుండా శాశ్వత డ్రైనేజీ కాలువ నిర్మించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు, పంచాయతీ యంత్రాంగం, గురుకుల సంక్షేమ శాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు.

# వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

## సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ.

కుత్బుల్లాపూర్. సెప్టెంబర్ 12. ప్రజాదర్బార్. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ భవన నిర్మాణ కార్మికుల అడ్డా నుండి ఐడిపిఎల్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీనీ ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ. ర్యాలీ ప్రారంభానికి ముందు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో జాన్ వెస్లీ మరియు పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యం మాట్లాడుతూ నైజాం పాలనలో పాలకుర్తి ప్రాంతంలో విస్నూరి రామచంద్రారెడ్డి భూస్వామి అక్రమాలను వీరనారి చిట్యాల ఐలమ్మ కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో ధైర్యంగా ప్రతిఘటించారని గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితోనే తెలంగాణ వ్యాప్తంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందనీ, ఇది శ్రామిక వర్గాల విముక్తి కోసం జరిగిన గొప్ప పోరాటమని వివరించారు. ఆ పోరాటంలో భాగంగా సుమారు 3 వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాల ద్వారా వెట్టి చాకిరిని రద్దు చేసి నిరుపేదలకు 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారని గుర్తుచేశారు నైజాం రజాకార్లు, దొరలు, భూస్వాముల అణచివేతలను ఎదుర్కొంటూ సాగిన ఆ పోరాటంలో వేలాది వేల మంది అమరులయ్యారనీ, వేలాది మంది దాడులు, చిత్రహింసలను ఎదుర్కొని నిలబడ్డారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులను స్మరించడం అంటే పీడిత వర్గాల విముక్తి పోరాటాన్ని గుర్తుచేసుకోవడమేనని



చెప్పారు రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సదస్సులు, మోటార్ సైకిల్ యాత్రలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని సాయుధ పోరాట స్ఫూర్తిని చాటిచెప్పే కార్యక్రమాలన్నింటినీ ప్రజలు, పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెంకటరామయ్య సంతోష్ నరేష్ లింగస్వామి పార్టీ సీనియర్ నాయకులు బిన్ సుదర్శన్ జి వెంకన్న టీవీఎస్ రమణ పార్టీ నాయకులు అంజయ్య బి సత్యం కరుణాకర్ జాకీర్ కే శీను జాకీర్ స్వాతి విజయ జాన్బి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గులలో బస్టాండ్ నిర్మాణానికి స్థలం ఇచ్చిన పనులు ప్రారంభించని ఆర్టీసీ అధికారులు...

## ఆసుపత్రిని కూల్చివేసి చేతులెత్తేసిన ఆర్టీసీపై విమర్శల వెల్లువ...

మాడ్గుల సెప్టెంబర్12( ప్రజా దర్బార్) మండల కేంద్రమైన మాడుగులలో బస్టాండ్ నిర్మాణం కోసం ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉన్న కోటి రూపాయల విలువచేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని సైతం కూల్చివేసి కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని ఆర్టీసీ వారి కోసం గ్రామస్తులు అప్పగిస్తే ఆర్టీసీ వారు నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై మండల ప్రజలు అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. గత 8సంవత్సరాల కిందట అప్పారెడ్డి పల్లికి వెళ్లే దారిలో పోలీస్ స్టేషన్ పక్కన ఆర్టీసీ కి 1 ఎకరం 20 గుంటల భూమిని బస్టాండ్ నిర్మాణం కోసం కేటాయించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కా వడంతో గ్రామంలోని ఆయన కుటుంబ సభ్యులు మాడుగుల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులను మంజూరు చేయించడంతోపాటు అధునాతనమైన బస్టాండ్ ను నిర్మించేందుకు ప్రతిపాదనలు సైతం ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లినట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. బస్టాండ్ నిర్మాణాన్ని కేటాయించిన స్థలంలో నిర్మిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉండదని భావించిన నాయకులు ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థలంలో బస్టాండ్ నిర్మించి ఆర్టీసీ ఆధీనంలో ఉన్న స్థలంలో 30 పడకల ఆసుపత్రి ని నిర్మించేందుకు ఉన్న అన్ని అడ్డంకులను తొలగించి పరిపాలన ఆమోదాలను సైతం తీసుకున్నారు. పూర్వపు ఆర్టీసీ వారి స్థలంలో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన



కొనసాగుతుండగా ఆర్టీసీ అధికారులు హంగామా చేసి ఉన్న ఆసుపత్రిని నేలమట్టం చేసి బస్టాండ్ నిర్మాణం పనులు చేపట్టడంలో మాత్రం జాప్యం చేయడంపై గ్రామస్తులు వివిధ గ్రామాల ప్రజలు ఆర్టీసీ వైఖరి పై గుర్రుగా ఉన్నారు. ఆసుపత్రిని కూల్చి వేయడం వల్ల రోగులకు వైద్య సేవలు అందించేందుకు నూతన గ్రామపంచాయతీ భవనంలో వైద్యం చేస్తున్న స్థలం సరిపోకపోవడం వల్ల వైద్యశాఖ వారు రోగులు ఇబ్బందులకు గురవుతుండడం గమనార్హం. ఆర్టీసీ వారు బస్టాండ్ నిర్మాణం తో పాటు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని గ్రామంలో జోరుగా ప్రచారం చేసి నిర్మాణం పనులలో మాత్రం వెనుకంజ వేయడంపై ఆర్టీసీ అధికారులు ఆలోచన చేయాలని ఇప్పటికైనా వెంటనే పనులను ప్రారంభించాలని ప్రయాణికులు, మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆదరణ సేవా సమితి ఆధ్వర్యంలో

# మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ

ప్రజాదర్బార్, కరీంనగర్ : కరీంనగర్ లో జ్యోతినగర్ 63వ డివిజన్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని రవి ల ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని రవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని వినాయక చవితి సందర్భంగా ప్రజలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా సహజ మట్టితో తయారైన పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోవడం ద్వారా జలవనరుల కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రకృతి పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలేందుకు ఆదరణ సేవా సమితి కృషి చేస్తుందని వారు అన్నారు.



పర్యావరణ పరిరక్షణ అనేది ఒక్కరి బాధ్యత కాదని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించి పర్యావరణహిత పండుగలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు, ఆదరణ సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించారని తెలిపారు.

# కాంగ్రెస్ నేతల అసత్య ఆరోపణలపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం!



దుబ్బాక, సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్) కాంగ్రెస్ నాయకుల అసత్య ఆరోపణలపై బీఆర్ఎస్ నాయకులు భగ్గుమన్నారు. మతిస్థిమితం కోల్పోయినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ఇల్లందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తిపోటు జరిగి ప్రాణాపాయం నుంచి బయటపడితే, కాంగ్రెస్ నాయకులు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజల విశ్వాసం లేని కాంగ్రెస్ నాయకులకు ప్రజలే గుణపాఠం చెబుతారని, గెలుపు చేతకాక ఎమ్మెల్యేపై విమర్శలు చేయడాన్ని సహించబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆయన కార్యకర్తలు అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు ఇల్లందుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి,బీఆర్ఎస్ నాయకులు,కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల మౌఢ్యం.. మసకబారుతున్న ప్రాయం..

### - విద్యార్థులకు మత్తు కాదు.. విద్య కావాలి- నిరాశ కాదు.. నమ్మకం కావాలి: గజిటెడ్ అధ్యాపకులు బి. వెంకట్- బి. వెంకట్, గజిటెడ్ అధ్యాపకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా

శంషాబాద్. సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్ ):–బాల్యంలో మట్టిలో ఆడించిన చేతులే.. జీవితంలో విలువైన కలలను నిర్మిస్తాయి. బాల్యం అమృత ప్రాయం. యవ్వనం విద్యార్థి దశలో స్వర్ణయవనిక. దేశ భవిష్యత్తుకు యువతే క్రియాత్మక సోపానం.. ప్రగతి పథానికి రథచక్రాలు. బాల్యం, యవ్వనం విద్యార్థి ఆశయ సౌధానికి గీటురాయి. వ్యక్తి వికాసానికి ప్రమిదలా భాసిల్లే ఈ వెలుగు వేకువ.. వేగంగా విస్తరిస్తున్న మాదకద్రవ్యాల మౌఢ్యంలో మసకబారిపోతోంది.యవ్వనం ఒక అవకాశం. విద్యార్థి దశ లక్ష్యసాధనకు పునాది. ఆ పునాదిలో మత్తు పదార్థాలకు చోటు కల్పిస్తే వ్యక్తిగత జీవితమే కాదు.. కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తు కూడా అంధకారంలోకి నెట్టివేయబడుతుంది. మాదకద్రవ్యాల వినియోగం ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, క్రమంగా వ్యసనంగా మారే ప్రమాదం ఉంది. చదువుపై ఆసక్తి తగ్గడం, కుటుంబ సంబంధాల్లో దూరం పెరగడం, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు, భవిష్యత్తుపై అనిశ్చితి వంటి సమస్యలు సామాజిక రుగ్మతకు దారితీస్తాయి.అయితే ఈ సమస్యను నిందలతో, నిట్టూర్పులతో పరిష్కరించలేం. అవగాహన, ఆప్యాయత, సరైన మార్గదర్శకత్వం, అవసరమైన సహాయం.. ఇవే విద్యార్థులను మానసిక సంఘర్షణల ఊబి నుంచి ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించే మార్గాలు.విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడటానికి స్నేహితుల ఒత్తిడి, కొత్త అనుభవాలపై ఆసక్తి, కుటుంబంలో సంభాషణ లోపం, చదువు లేదా వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే వైఫల్యాలు, ఒంటరితనం, సహచర సమూహాల నుంచి వెలివేత వంటి అనేక కారణాలు ఉన్నాయి. కుటుంబంలో నమ్మకం సన్నగిల్లడం, ఆర్థిక ఇబ్బందులు, భవిష్యత్తుపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన సహాయం అందించాలి.మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నిర్ణయ సామర్థ్యం దెబ్బతినడంతో పాటు చదువుపై ఆసక్తి తగ్గడం, పాఠశాల లేదా కళాశాలకు హాజరు లోపించడం, పరీక్షల్లో ఆశాజనక ఫలితాలు సాధించలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ పరిస్థితిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కారణాలను విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది. విద్యార్థి ప్రవర్తనలో వచ్చే మార్పులను నిత్యం గమనించాలి. ఆవేశపూరితంగా తీర్పు ఇవ్వకుండా.. విద్యార్థి ఆలోచనా స్థాయికి వెళ్లి ప్రశాంతంగా పరిస్థితిని అంచనా వేయాలి. తప్పిపోయినవాడిగా ముద్ర వేయడం సమస్యను మరింత జటిలం చేస్తుంది. ఎంతటి కఠినమైన అంశాన్నైనా సున్నితమైన కోణంలో పరిష్కరించాలి. ఉపాధ్యాయుల కర్తవ్యం కేవలం పాఠ్యబోధనకే పరిమితం కాకూడదు. విద్యార్థుల జీవితాల్లో వారు కీలకమైన మార్గదర్శకులుగా నిలవాలి. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై వాస్తవాధారిత అవగాహన కల్పించడం, తప్పుడు ప్రచారాలను ఖండించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై చర్చలు నిర్వహించడం వారి బాధ్యతల్లో భాగం కావాలివిద్యార్థుల ప్రవర్తనలో



ఆకస్మిక మార్పులు కనిపించినప్పుడు వారిని అందరి ముందు అవమానించకుండా వ్యక్తిగతంగా మాట్లాడాలి. అవసరమైతే తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుని కౌన్సెలింగ్ వంటి నిపుణుల సహాయాన్ని అందించాలి. క్రీడలు, సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆసక్తులు, స్నేహాలను పెంపొందించవచ్చు. ఉపాధ్యాయుడి మాటల్లో శిక్ష భయం కంటే.. అభయం, ఆత్మీయత ప్రస్ఫుటమవ్వాలి.అదే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రతిరోజూ కొంత సమయం మాట్లాడాలి. స్పష్టమైన పరిమితులు, బాధ్యతాయుతమైన నిర్ణయాల ప్రాధాన్యతను సులభమైన రీతిలో వివరించాలి. సమస్య ఉన్నట్లు గుర్తిస్తే నిపుణుల సహాయం కోరేందుకు సంకోచించకూడదు.విద్యార్థుల భవిష్యత్తును అంధకారం నుంచి అద్భుత ఆవిష్కరణల వైపు నడిపించేందుకు సమాజం నుంచి బలమైన భరోసా లభించాలి. స్థానిక సంస్థలు, ఆరోగ్య విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసుశాఖ, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు, మార్గదర్శక సదస్సులు నిర్వహించాలి. మత్తు పదార్థాల అక్రమ రవాణాపై చట్టపరమైన చర్యలు కఠినంగా ఉండాలి. నిరోధం, ముందస్తు గుర్తింపు, చికిత్స, పునరావాసం.. ఈ నాలుగు అంశాలు సమర్థంగా పనిచేసినప్పుడే ఆశాజనక ఫలితాలు సాధ్యమవుతాయి. విద్యార్థులు మాదకద్రవ్యాల విషపు కోరల నుంచి రక్షించబడితే అది ఒక కుటుంబాన్ని కాపాడినట్టే.. ఒక జీవితానికి దిశ చూపించినట్టే.. సమాజ గమనాన్ని సంస్కరణల వైపు మళ్లించినట్టే.విద్యార్థి విధ్వంసానికి గురైతే.. దండన కన్నా పరిష్కారాలను అన్వేషించాలి. తల్లిదండ్రులు ప్రేమతో వినాలి. ఉపాధ్యాయులు బాధ్యతతో మార్గనిర్దేశం చేయాలి. సమాజం అప్రమత్తంగా ఉండాలి. ప్రభుత్వ వ్యవస్థలు ఉదారంగా సహాయాన్ని అందించాలి.విద్యార్థులకు మత్తు కాదు.. విద్య కావాలి. నిరాశ కాదు.. నమ్మకం కావాలి. తప్పుదారి కాదు.. ఉజ్వల పథం కావాలి. అదే మనందరి లక్ష్యం. ఆ ఆశయం దిశగా అనునిత్యం అంకితమవుదాం.

# వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి

### - డీజే పెడితే సీజ్ చేస్తాం: షాబాద్ సీఐ లక్ష్మీరెడ్డి - మహిళలు, చిన్నారులకు ఇబ్బంది లేకుండా మండపాల ఏర్పాటు - మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ తప్పనిసరి: ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి - వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సదుపాయం: ఏఈ కోటేశ్వరరావు

షాబాద్ సెప్టెంబర్12(ప్రజాదర్బార్) వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని షాబాద్ సీఐ లక్ష్మీరెడ్డి సూచించారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో వినాయక మండపాల నిర్వాహకులు, డీజే ఆపరేటర్లతో పోలీసుల ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసుల అనుమతులు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు.వినాయక మండపాలను గతంలో ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే ఏర్పాటు చేసుకోవాలని, కొత్త ప్రాంతాల్లో మండపాలు ఏర్పాటు చేయాలంటే సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ లక్ష్మీ రెడ్డి తెలిపారు. మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండపాల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు.డీజే విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, నిబంధనలకు విరుద్ధంగా డీజే వినియోగిస్తే సీజ్ చేస్తామని సీఐ లక్ష్మీరెడ్డి హెచ్చరించారు. పండుగను ఆనందంగా జరుపుకోవడంతో పాటు ఇతరులకు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మండపాల వద్ద భక్తియుతంగా మెలగాలే తప్ప సినిమా పాటలు పెట్టి ఆధ్యాత్మికతను దెబ్బతీయొద్దని తెలిపారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఫైర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి సూచించారు. ప్రతి వినాయక మండపం వద్ద తప్పనిసరిగా ఫైర్ ఎస్టింగ్విషర్, ఇసుక బకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.




మండపాల వద్ద ఫైర్ క్రాకర్స్ నిల్వ చేయరాదని స్పష్టం చేశారు. ప్రమాదాలు చోటుచేసుకుంటే వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. వినాయక మండపాలకు నిబంధనల మేరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తామని ఏఈ కోటేశ్వరరావు తెలిపారు. విద్యుత్ కనెక్షన్ల విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు ముందుగానే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఏదైనా ఇబ్బంది తలెత్తితే సకాలంలో స్పందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పీస్ కమిటీ సమావేశంలో ఎస్సైలు విజయ్, చెన్నారెడ్డి, ఆర్ఐ కాజా పాషా, ఫైర్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, వినాయక మండపాల నిర్వాహకులు, డీజే ఆపరేటర్లు పాల్గొన్నారు. పండుగను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అందరూ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రధానం

సూర్యాపేట జిల్లా/ నాగారం ప్రజా దర్బార్ (సెప్టెంబర్ 12)శారీరక, మానసికఉల్లాసానిచ్చే క్రీడలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఫణిగిరి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మండల స్థాయి క్రీడల్లో అండర్--14, 17 విభాగాల్లో కబడ్డీ, ఖో--ఖో, వాలీబాల్ ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కబడ్డీ అండర్--17 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి ఫణిగిరి జడ్పీహెచ్ఎస్, 17 బాలికల విభాగంలో ఈటూరు జడ్పీహెచ్ఎస్ ప్రథమ, కబడ్డీ అండర్ 14 విభాగంలో బాలుర వర్ధమానుకోట జడ్పీహెచ్ఎస్, బాలికల కేజీబీవీ వర్ధమానుకోట, వాలీబాల్ అండర్--17 బాలుర విభాగంలో జడ్పీహెచ్ఎస్ వర్ధమానుకోట, బాలికల జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, అండర్--14 విభాగంలో బాలుర జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, బాలికల జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, ఖో--ఖో 17 విభాగంలో బాలుర జడ్పీహెచ్ఎస్ ఫణిగిరి, బాలికల జడ్పీహెచ్స్ ఈటూరు, 14 విభాగంలో బాలుర జడ్పీహెచ్ఎస్ ఈటూరు, బాలికల జడ్పీహెచ్ఎస్ పసునూర్, అలాగే అండర్--14



విభాగంలో కబడ్డీ ద్వితీయ బహుమతి మోడల్ స్కూల్, 14 భాగంలో బాలుర ద్వితీయ బహుమతి మేరీమదర్ పాఠశాలలు బహుమతులు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, ఉపసర్పంచ్ వల్లా భాను ప్రకాశ్, దాతలు కొలిశెట్టి వెంకట్ పవన్, కొలిశెట్టి శ్వేత, స్పందన, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ క్రీడల డివిజన్ కన్వీనర్ యాదయ్య, మండల కన్వీనర్ యాకయ్య, ఫిజికల్ డైరెక్టర్‌లు కష్ణమూర్తి, రమేష్, కలమ్మ, మహేశ్వరి, మహేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఇందు కళాశాలలో ఘనంగా ముగిసిన 30 గంటల హ్యాకథాన్ - 2026

**- 450 మంది విద్యార్థులు, 92 వినూత్న ప్రాజెక్టులు - సామాజిక సమస్యలకు టెక్ పరిష్కారాలు**




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12, (ప్రజాదర్బార్):** ఇబ్రహీంపట్నం, శేరిగూడలోని ప్రతిష్టాత్మక శ్రీ ఇందు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో 2 రోజుల పాటు నిర్వహించిన 30 గంటల మెగా హ్యాకథాన్-2026 ఘనంగా ముగిసింది. కళాశాల చైర్మన్ ఆర్.వెంకట్రావు, కార్యదర్శి ఆర్.అనుప్ చక్రవర్తి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11, 12 తేదీల్లో ఈ హ్యాకథాన్ ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ హ్యాకథాన్ కు ముందు విద్యార్థుల కోసం 4 రోజుల పాటు ప్రత్యేక బూట్ క్యాంప్ నిర్వహించి, ఐడెంటిటీ ఎఐ, డేటా సైన్స్, ఏజెంటిక్ ఎఐ, జనరేటివ్ ఎఐ వంటి అత్యాధునిక సాంకేతిక అంశాలపై పరిశ్రమ నిపుణులతో శిక్షణ ఇప్పించారు. ఈ 30 గంటల హ్యాకథాన్ లో కళాశాలలోని వివిధ విభాగాలకు చెందిన సుమారు 450 మంది విద్యార్థులు 90కి పైగా బృందాలుగా ఏర్పడి 92 వినూత్న ప్రాజెక్టులను రూపొందించారు. 30 గంటల పాటు నిద్రాహారాలు మాని, నిరంతరంగా శ్రమించి తమ ఆలోచనలను ఆచరణలో పెట్టడం విశేషం. విద్యార్థులు కేవలం సాంకేతిక ప్రాజెక్టులకే పరిమితం కాకుండా ప్రభుత్వ పథకాల అమలు, మహిళల భద్రత, మహిళా సాధికారత విధానాలు, రైతు సమస్యలు, ట్రాఫిక్ మేనేజ్మెంట్, హెల్త్ కేర్ వంటి సామాజిక అంశాలకు సాంకేతిక పరిష్కారాలు చూపే ప్రాజెక్టులను అభివృద్ధి చేశారు. విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి, మూల్యాంకనం చేయడానికి టిసిఎస్, టెక్ మహీంద్ర, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్, కాపజెమినీ వంటి ప్రముఖ ఎం.ఎన్.సి కంపెనీల నుండి మేనేజర్లు, టెక్నికల్ హెడ్స్, సీనియర్ నిపుణులు జడ్జీలుగా విచ్చేశారు. ప్రతి ప్రాజెక్టు యొక్క నాణ్యత, సాంకేతిక వినియోగం, ఆవిష్కరణ, సమస్య పరిష్కార సామర్థ్యం, సమాజానికి ఉపయోగం అనే అంశాల ఆధారంగా ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేశారు. అనంతరం నిర్వహించిన ముగింపు సభలో విజేతలుగా నిలిచిన మొదటి, రెండు, మూడో స్థానాలలో నిలిచిన బృందాలకు భారీ ప్రైజ్ మనీ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ... విద్యార్థులు రూపొందించిన ఉత్తమ ప్రాజెక్టులు వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించే స్థాయిలో ఉన్నాయని కొనియాడారు. వీటిని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి స్టార్టప్ లుగా మార్చేందుకు తమ వంతు సాంకేతిక సహకారం, మార్గదర్శకత్వం అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం, వారిలో సృజనాత్మకత, బృందపని, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం, సమాజానికి ఉపయోగపడే వినూత్న సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడమే ఈ హ్యాకథాన్ ప్రధాన ఉద్దేశమని కళాశాల యాజమాన్యం తెలిపింది.

# హైదరాబాద్‌కు శాపంగా మారిన బీఆర్ఎస్ పదేళ్ల పాలన

**- చరిత్రలో నిలిచిపోయేలా సీఎం రేవంత్ తెచ్చిన 'క్యూర్-2026' బిల్లు**

**- అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రశంసలు**

**- జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా చేయడం గొప్ప నిర్ణయం**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12, (ప్రజాదర్బార్):** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో హైదరాబాద్ ను లండన్, డల్లాస్ చేస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి నగరాన్ని శాపగ్రస్తంగా మార్చారని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తీవ్రంగా విమర్శించారు. శాసనసభలో కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ (క్యూర్-2026) బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొని మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడారు. "70 ఏళ్ల క్రితం హైదరాబాద్ నగరం కోసం చట్టం చేసిన నాటికి, ఇప్పటికి పది రెట్లు జనాభా పెరిగింది. తెలంగాణ జనాభాలో సగం మంది హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే నివాసం ఉంటున్నారు. ఇంత పెద్ద జనాభా ఉన్న నగరం కోసం 70 ఏళ్లలో ఎవరూ ఆలోచించని రీతిలో ఎంతో దూరదృష్టితో సీఎం రేవంత్ రెడ్డి క్యూర్ బిల్లు తీసుకువచ్చారు. ఇది చరిత్రలో నిలిచిపోతుంది" అని అన్నారు. నగరం నలువైపులా విస్తరిస్తున్న తరుణంలో జీహెచ్ఎంసీని మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం గొప్ప నిర్ణయం అని కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులు పదేళ్ల పాటు మాటలు చెప్పడానికే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వంలా ఆచరణలో చూపలేదని విమర్శించారు. అందుకే ఈ బిల్లులోని అంశాలన్నీ పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని సీఎంకు సూచించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, హైడ్రాలు సమన్వయంతో పనిచేస్తేనే సమస్యలు తలెత్తవని, బిల్లులో పేర్కొన్నట్టుగా మూడు నెలలకోసారి కాకుండా ప్రతి నెలా సమన్వయ కమిటీ పర్యవేక్షిస్తే మరింత ఉత్తమంగా ఉంటుందని సూచించారు. నిర్దేశించుకున్న సమయంలోగా పనులు పూర్తయ్యేలా అధికార యంత్రాంగాన్ని నడిపించాలని కోరారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు ఈ బిల్లులోని అంశాలన్నీ పూర్తిస్థాయిలో అమలైతే నగరవాసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉంటారని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు.

# నెక్సా షో రూమ్ లో న్యూ బాలేనో కార్ లాంచింగ్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి







**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి సెప్టెంబర్ 12** కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన నూతన 'బాలినో' కారు లాంచింగ్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన బాలినో కారును ఆవిష్కరించి, షోరూమ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏజీఎం మధు మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన బెలినో కారు లో అనేక రకాల నూతన టెక్నాలజీతో అధునాతన ఫీచర్స్ కలిగి ఉన్నాయని వాహనదారులకు అత్యధిక సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన అన్నారు. అంతేకాకుండా ఈ వాహనం లీటర్ పెట్రోల్ కు 23.80, ఆటోమేటిక్ వాహనం 24.77, సిఎన్ జి వాడితే 33.61 కిలోమీటర్లు యావరేజ్ వస్తుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని కామారెడ్డి పట్టణ ప్రజల వినియోగించుకోవాలని సూచించారు. ఈ వాహనాల కొనుగోలుపై రుణ సౌకర్యాలు కలిగి ఉన్నాయని తెలిపారు. అనంతరం చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి మాట్లాడుతూ ఈ నూతన మోడల్ వాహనం అత్యాధునిక సౌకర్యాలతో వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటుందని చైర్పర్సన్ అన్నారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ కాసార్ల గోదావరి స్వామి, డి.ఎస్.పి మధుసూదన్, నాయకులు ఇప్ప శ్రీనివాస్, కాసర్ల స్వామి, ఏజీఎం మధు, సేల్స్ మేనేజర్ నరేష్ తో పాటు షో రూమ్ సిబ్బంది నాగరాజు, శ్రీనివాస్ ,రాములు ,నిర్వాహకులు, సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు.. తాత మధు దిష్టిబొమ్మ దగ్ధం:



**హత్నూర సెప్టెంబర్ 12 (ప్రజా దర్బార్)**తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌పై తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం దౌల్తాబాద్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తాత మధు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నత పదవిలో కొనసాగుతున్న అసెంబ్లీ స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని నాయకులు మండిపడ్డారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణలో రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉండొచ్చుగానీ, వ్యక్తిగతంగా కించపరిచే వ్యాఖ్యలు చేయడం మాత్రం తగదని వారు పేర్కొన్నారు. ఆందోళన నేపథ్యంలో దౌల్తాబాద్ చౌరస్తాలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రజా దర్బార్ ఎడిటర్ వేణుగోపాల్ శర్మ







**కీసర,సెప్టెంబర్ 12 ప్రజా దర్బార్:** తెలంగాణలో ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామివారిని ప్రజా దర్బార్ దినపత్రిక వ్యవస్థాపకులు, ఎడిటర్ వేణుగోపాల్ శర్మ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు,వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు చేశారు.శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని వేణుగోపాల్ శర్మ ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో కీసర ప్రవీణ్ కుమార్ చారి,తంగేళ్లపల్లి భవాని శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల చరిత్రకు 90 ఏళ్లు..

**- హన్మకొండలో మూడు రోజులపాటు ఏఐఎస్ఎఫ్ మహాసభలు**

**- ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాల గోడపత్రిక విడుదల చేసిన రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**




**మేడిపల్లి,సెప్టెంబర్12(ప్రజాదర్బార్) :** దేశ స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ వార్షికోత్సవ మహాసభలను సెప్టెంబర్ 28,29,30 తేదీల్లో హన్మకొండలో ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, మేధావులు, పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.శనివారం మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో కార్యాలయం ఎదుట 90వ వార్షికోత్సవాల గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ చదువు,పోరాటం,చదువు పోరాడు అనే నినాదంతో తొమ్మిది దశాబ్దాలుగా విద్యార్థుల హక్కుల కోసం ఏఐఎస్ఎఫ్ పోరాడుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని విమర్శించారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ,కాషాయీకరణ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యార్థులపై పెరుగుతున్న ఫీజుల భారం, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత వంటి సమస్యలపై మహాసభల్లో విస్తృత చర్చ జరిపి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని, విద్యారంగంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షుడు హరీష్, జిల్లా నాయకులు దుర్గాప్రసాద్, శ్రీకాంత్, గణేష్, కృపాకర్, వెంకట్, రాము తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ బాగ్ కన్వీనర్‌గా ఉప్పరి విజయ్ నియామకం...

**- గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి ప్రత్యేక కార్యాచరణ**



**మేడిపల్లి,సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోడుప్పల్ బాగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ సూనెముంతల రవీందర్ గౌడ్,బోడుప్పల్ బాగ్ కన్వీనర్‌గా ఉప్పరి విజయ్‌ను నియమించారు. చెంగిచెర్ల,బోడుప్పల్ రెండు డివిజన్లకు ఆయన కన్వీనర్‌గా వ్యవహరించనున్నట్లు ప్రకటించారు.అదేవిధంగా ఆసర్ల బీరప్ప,పాడిశెట్టి ప్రేమ్ కుమార్, కలకొండ సత్యంచారి, సూకల సాయి నరేందర్,ఎస్.ఎం. ప్రగతి,నర్సింగ్ నాయక్, గొల్లపూడి శ్రీనివాసరావు,వికాస్ గౌడ్,జడిగే మురళి యాదవ్,గద్ద తిరుపతి యాదవ్,పాలిపెల్లి రాజేష్, జక్క అరుణ్ కుమార్,గడ్డి రమేష్,కొత్త శివ యాదవ్ తదితరులను కో-కన్వీనర్లుగా నియమించారు.ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.వినాయక మండప నిర్వాహకులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ బల్ల స్వప్న,సిలివేరు శంకర్,దేవరకొండ వెంకటాచారి,బజార్ కిరణ్ గౌడ్,రాసాల మహేష్ యాదవ్, దొంతి నవీన్ ముదిరాజ్,చినింగళ్ల అనిల్,చారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే.....రాజా మార్గం... న్యాయమూర్తి బీ.దీక్ష



**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి సెప్టెంబర్ 12**కామారెడ్డి కోర్ట్ న్యాయమూర్తి శ్రీమతి బి. దీక్ష, అడిషనల్ జై ఎఫ్ సి ఎం కం జూనియర్ సివిల్ జడ్జి (మొబైల్ మెజిస్ట్రేట్ ) ఢ లోక్ అదాలత్ సభ్యులు న్యాయవాదులు ఎం.ఏ. సలీం,అంగరాజ్...ఈరోజు కామారెడ్డి కోర్ట్ అడిషనల్ జె ఎఫ్ సి ఎం కం జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి శ్రీమతి బి. దీక్ష గారు జాతీయ లోక్ అదాలత్ భాగముగా సుమారు 136 అడిషనల్ జె ఎఫ్ సి ఎం, సెకండ్ అడిషనల్ జె ఎఫ్ సిఎం, స్పెషల్ మొబైల్ ఢ సెకండ్ క్లాస్ కోర్టు కామారెడ్డి కేసులను పరిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా న్యాయమూర్తి దీక్ష మాట్లాడుతూ కక్షిదారులు సుధీర్ గా కాలముగా కోర్టుల చుట్టూ తిరగకుండా తమ తమ కేసులను పరిష్కారం మే ఉత్తమమని అన్నారు. అలాగే రాజీ..... మార్గం రాజమార్గ... ఉత్తమమని తెలిపారు. ఇట్టి జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో సభ్యులు న్యాయవాదులు శ్రీ ఎం ఏ సలీం మరియు డీ. అంగరాజ్ లు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులు మొదలగు వారు పాల్గొన్నారు. ఇట్టి ఎం ఏ సలీం న్యాయవాదిలోక్ అదాలత్ సభ్యులు స్పెషల్ మొబైల్ కోర్టు. కామారెడ్డి

# మొరంగపల్లి గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ ఏ. చంద్రప్రియ



**మోమిన్ పేట సెప్టెంబర్ 12 ప్రజా దర్బార్.**మోమిన్‌పేట మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ కుమార్తె డాక్టర్ ఏ. చంద్రప్రియ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మంగళికుంట్ల సరళమ్మ కుటుంబాన్ని, ముస్తాక్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఉరబాయి భూపతిరెడ్డి కుటుంబాన్ని, పుండికారి నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పిస్తూ, అవసరమైన సమయంలో అండగా ఉంటామని డాక్టర్ ఏ. చంద్రప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రెడ్డి, బుధారపు బుచ్చిరెడ్డి, పులి గరి వెంకటయ్య పట్లోళ్ళ కృష్ణారెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి**



యాదాద్రి (బీబీనగర్) సెప్టెంబర్ 12 ప్రజాదర్బార్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బీబీనగర్ లో కొమ్మిడి కోదండరామిరెడ్డి అధ్యయన వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వాస్తవాలు–వక్రీకరణలు అనే అంశంపై జరిగిన సెమినార్ లో చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నాడు నైజాం ప్రభుత్వం భూస్వాముల అండతో గ్రామాలలో నిర్వహించిన దహనకాండ కు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో వెట్టి చాకిరి విముక్తి కోసం, భూమి కోసం, భుక్తి కోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. నాటి పోరాట ఫలితాలు నేడు అనుభవిస్తున్న తరాలు మరువకూడదని అన్నారు. రక్షిత కౌలుదారు చట్టం, భూ సంస్కరణల చట్టం, సీలింగ్ చట్టాలు వచ్చాయని అన్నారు. కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమాజం కోసం జరిగిన మహత్తర పోరాటమని గుర్తు చేశారు. కుల, మతాలకు అతీతంగా సాగిన ఆ సాయుధ పోరాటాన్ని నేడు ఆ పోరాటంలో ఇసుమంత పాత్రలేని ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాదులు హిందువులు – ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్నారని అన్నారు. నాటి పోరాటంలో నైజాం ముస్లిం అయినప్పటికీ ఆ సాయుధ పోరాటంలో అనేక మంది ముస్లింలు పోరాడి అమరులయ్యారని తెలిపారు. నాడు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, దోపిడీకి వ్యతిరేకంగా సాగిన పోరాటంగానే భావించి నాటి సమాజం సాయుధ పోరాటంలో పాల్గొన్నదని అన్నారు. చరిత్రను వక్రీకరించి హిందూ – ముస్లింల మధ్యన విభజన రాజకీయాలు చేస్తూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం కాకుండా చేస్తుందని అన్నారు. ఇట్టి బిజెపి యొక్క కుటిల ప్రయత్నాన్ని కార్మిక వర్గం, ప్రజలు చైతన్యయుతంగా తిప్పి కొట్టాలన్నారు. అంతకుముందు సిపిఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి



చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ద్వితీయ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఇదే సందర్భంగా ఇటీవల అమరులైన సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొట్ట యాదమ్మ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో మండల కన్వీనర్ బండారు శ్రవణ్ కుమార్, రైతు సంఘం నాయకులు బండారు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు మేకల బాబు, పంజాల జంగయ్య, ఒవల్దాస్ కొండల్, దండెబోయిన శ్రీశైలం, పాశం బాలయ్య, పొట్ట ఉపేందర్, చేట్టబోయిన కనకయ్య, కుంట యాదిరెడ్డి, కోట శంకర్, పొట్ట లక్ష్మీనరసమ్మ, నిమ్మల లాలయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రెండోసారి ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఏశాల శారద



**యాదాద్రి(తుర్కపల్లి) సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్)**తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఏశాల శారద రెండోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలు ఫోటోగ్రఫీ వృత్తిలో మరింత రాణించేలా కృషి చేస్తానన్నారు. మహిళల్లో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు, ఫోటోగ్రఫీ రంగంలో వారికి మరిన్ని అవకాశాలు కల్పించేలా చైతన్యం తీసుకువస్తానని తెలిపారు. మహిళా ఫోటోగ్రాఫర్ల సమస్యలను సంఘం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రెండోసారి తనకు ఈ బాధ్యత అప్పగించిన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు, పెద్దలకు ఏశాల శారదప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచుల సమస్యలు పరిష్కరించాలి

**- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసిన రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రతినిధులు.**



**మోమిన్ పేట సెప్టెంబర్ 12 ప్రజా దర్బార్.** హొసర్పంచులు ఎదుం్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రతిని ధులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో పాటు, సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వారు కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, సర్పంచుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సీతక్క సర్పంచుల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భూమన్న యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రదీప్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణం కీర్తి రామకృష్ణ, సంఘం ప్రతినిధులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.హొ

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**పెండింగ్ నోటీసుల డెలివరీ, హియరింగ్‌లు, దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

**- రోజువారీ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ సెప్టెంబర్ 12**జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ా×=) ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల డెలివరీ, హియరింగ్‌లు, దరఖాస్తులు, ఫారాల డిస్పోజల్‌లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు అధికారులు రోజువారీ కార్యాచరణ ప్రణాళికతో పనిచేయాలని స్పష్టం చేశారు. శనివారం తహసీల్దార్లు, సహాయ ఓటరు నమోదు అధికారులు (ూజు=ా), సంబంధిత అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ా×= ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల పరిధిలో మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల డెలివరీ, హియరింగ్‌లు, దరఖాస్తుల పరిష్కారం, ఫారాల డిస్పోజల్ తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ అర్బన్ మండలంలో ఏఈఆర్వో పరిధిలో సుమారు 26 వేల నోటీసులు డెలివరీకి పెండింగ్‌లో ఉండగా, ఇప్పటివరకు సుమారు 600 హియరింగ్‌లు మాత్రమే పూర్తికావడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ నోటీసుల డెలివరీతో పాటు హియరింగ్‌లు, దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. బోథ్ మండలంతో పాటు నియోజకవర్గంలోని ఇతర మండలాల్లోనూ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ా×= ప్రక్రియకు నవంబర్ 5వ తేదీ తుది గడువు ఉన్నందున, అందుబాటులో ఉన్న పనిదినాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు ప్రతి రోజూ కనీసం 900 నోటీసులు, దరఖాస్తుల ప్రక్రియను పూర్తి చేసేలా మండలాల వారీగా కార్యాచరణ రూపొందించుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. రోజువారీ పురోగతిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పెండింగ్‌లో ఉన్న నోటీసులను సంబంధిత ఓటర్లకు వంద శాతం అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసుల డెలివరీ అనంతరం హియరింగ్‌లను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సంబంధిత ఫారాలను వెంటనే డిస్పోజ్ చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఫస్ట్ డాక్యుమెంట్, సపోర్టింగ్ డాక్యుమెంట్లతో పాటు 1987కు ముందు, 2002కు ముందు, 2004 తర్వాత కాలానికి సంబంధించిన పత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పత్రాలను నిబంధనల మేరకు రిటర్నింగ్ అధికారికి




పంపాలని, పత్రాల పరిశీలనలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారం–6, తొలగింపులు, అభ్యంతరాలకు సంబంధించిన ఫారం–7, సవరణలకు సంబంధించిన ఫారం–8 దరఖాస్తులు క్షేత్రస్థాయి నుంచి సంబంధిత కార్యాలయాలకు సకాలంలో చేరేలా బీఎల్‌వోలు, ఏఈఆర్వోలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా రూపకల్పన అత్యంత కీలకమైన ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హులైన పేర్లను నిబంధనల ప్రకారం తొలగించేలా పారదర్శకంగా చర్యలు చేపట్టాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా, నిర్దేశిత లక్ష్యాలను ప్రతిరోజూ సాధిస్తూ ా×= ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ జూమ్ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, రెవెన్యూ అధికారులు, తహసీల్దార్లు, ఏఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి....



**కారేపల్లి, ప్రజాదర్బార్ సెప్టెంబర్ 12**సింగరేణి మండలం లోని పేరేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కాలువలో పడి పోలేబోయిన వెంకన్న అనే వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పేరేపల్లి గ్రామనికి చెందిన వెంకన్న శుక్రవారం రాత్రి పాత కె సి ఆర్ కాలనీ నుండి గ్రామంలో కి రాత్రి 11.30 ల వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడిపోయారు. శనివారం మృతదేహం లభ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# సిపిఐఎంఎల్, మాస్ లైన్ పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు



**ఉట్కూర్, సెప్టెంబర్ 12, ( ప్రజా దర్బార్ ):**నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలో సీపీఐ(ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు తేదీ 12 ,13 సెప్టెంబర్ 2026 తేదీలలో జరుగుతున్నాయి అని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ మాట్లాడుతూ మన దేశ చరిత్రలో అత్యంత దుర్మార్గంగా ధనికులు కార్మిక వర్గాన్ని, అగ్రకులాలు నిమ్న కులాలను అణిచివేయడం లేదా సామాజికంగా వెలివేయడం జరిగింది. పురుషాదిక్యఅహంకారం తో మహిళలను వివక్షత తో చూడడం ఇటువంటి చరిత్ర చాలా ఉన్నదని ఈ చరిత్రను మార్చాలని అందుకు మనమందరం సిద్ధం కావాలనీ హాజరైన కార్యకర్తలకు తెలియజేశారు .అందరూ సమానంగా ఉండే సమసమాజం, నవ సమాజం కోసం పోరాడాలని దేవేందర్ ప్రాఖీ జిల్లా అధ్యక్షులు, మాస్ లైన్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల లో పాల్గొని ప్రారంభ ఉపన్యాసం ఇచ్చి పిలుపునిచ్చారు. శనివారం శ్రామిక భవన్ లో జరిగిన పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులలో లితత్వశాస్త్రంలి అనే అంశం పై సలీం సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మక్తల్ డివిజన్ కార్యదర్శి బోధించగా, జిల్లా నాయకులు జయలక్ష్మి ఈ క్లాస్కు అధ్యక్షత వహించారు. మనదేశంలో ఏర్పడినటువంటి చాతుర్వర్ణ వ్యవస్థ పై వర్ణాలు కింది వర్ణాలపై అనేక రకాలుగా వివక్షతలు చూపుతూ సామాజికంగా వెలివేసి ఆత్మగౌరవం లేకుండా చేసాయి. రాజరిక వ్యవస్థలో రాజులు ప్రజలకు ఏమాత్రం స్వేచ్ఛ లేకుండా బానిసలుగా మార్చుకొని పరిపాలించారు. పదహారు వందల సంవత్సరంలో వ్యాపారం పేరుతో బ్రిటిష్ వాళ్లు ప్రవేశించి అన్ని రకాలుగా దోచుకున్నారు పూర్తిగా ఆర్థికంగా, మానసికంగా భారతీయులను లోబర్చుకొని దేశ సంపదను ఇంగ్లాండ్ కు తరలించి దేశాన్ని ఆర్థికంగా బలహీనపరిచారు ఇక్కడి ముడి సరుకును తీసుకెళ్లి తమ పరిశ్రమల్లో సరుకుగా తయారు చేసిన వస్తువులను ఇక్కడ అమ్ముకొని దేశాన్ని మార్కెట్ గా మార్చారు. వారికి బానిసలుగా ఉండడానికి వారి అనుకూల విద్యా వ్యవస్థను ప్రవేశపెట్టారు. 1947లో అధికార మార్పిడి జరిగిన తర్వాత మన దేశ పాలకులు అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని కొన్ని ఉపశమనం కలిగించే పథకాలు ప్రవేశపెట్టి, నిర్మాణాలు చేపట్టి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెట్టారు. కేవలం వాళ్ల రాజకీయ మనుగడ, ఓట్లు పొందడం కోసం అభివృద్ధి పేరుతో వివిధ రకాల పనులు చేయడం, పథకాలు ప్రవేశపెట్టడం చేశారు, అనేక రకాలుగా కుంబకోణాలు చేసి దేశ సంపదను తమ స్వంత జేబుల్లోకి మార్చుకున్నారు. అంతేకానీ నిజంగా ప్రజలను అభివృద్ధి వైపు నడిపించాలనే చిత్తశుద్ధి నాటి నుండి నేటి వరకు పాలక వర్గాల్లో ఎక్కడ కనిపిస్తలేదు అన్నాడు. నాటి కాంగ్రెస్ మోసాలను అవినీతని ఆసరాగా చేసుకొని 2014 లో అధికారం లోకి వచ్చిన మోడీ దేశ సంపదను ఆదాని అంబానీ లాంటి



పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు కారు చౌకగా అమ్మేస్తున్నాడు. దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని సామ్రాజ్యవాదైన అమెరికా ముందు తాకట్టు పెట్టాడు నిత్యం దేవుడిని మతాన్ని రాజకీయాల్లోకి లాగుతూ తన రాజకీయ అవసరాలను తీర్చుకుంటున్నాడు. మహిళలపై లైంగిక హింస జరిగిన, నిమ్న కులాలపై అగ్రవర్ణాల దాడులు జరిగిన ఎక్కడ కూడా నోరు విప్పడం లేదు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహ, ఉపా కేసులు పెట్టి అనేక నిర్బంధాలకు గురి చేస్తున్నాడు. కావున నేటి ప్రజలు మతాన్ని కులాన్ని వదిలేసి పాలక వర్గాల మోసాలను అర్థం చేసుకొని సామ్రాజ్యవాద పెట్టుబడిదారులు దోచుకుంటున్నటువంటి విధానాన్ని ప్రశ్నించాలని అన్నారు. ఈ దోపిడీ విధానం లేని సమసమాజాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ తరగతులలో పార్టీ జిల్లా కార్యదర్శి బి. రాము జిల్లా నాయకులు కె. కాశినాథ్, పి.రామకృష్ణ, కొండా నర్సిములు, ఛన్నారెడ్డి, కాళేశ్వర్, భగవంతు , పార్టీ డివిజన్, మండల నాయకులు ఎల్కోటి చెన్నప్ప, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి సిద్దు, జీ కృష్ణయ్య,ఏఐపీకే ఎంఎస్ మండల కార్యదర్శి మల్లేష్, చిన్న బాలు, జి.గోవర్ధన్ రెడ్డికార్యకర్తలు పాల్గొన్నారు.

## మధు యాస్కిగౌడును సన్మానించిన గౌని నర్సింహా గౌడ్...



**హస్తినాపురం సెప్టెంబర్ 12( ప్రజా దర్బార్)** ఏఐసీసీ అనుబంధ విభాగమైన'ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్' జాతీయ అధ్యక్షులుగా నియమితులైన మధు గౌడ్ యాస్కి గౌడ్ ని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో టీపీసీసీ ప్రచార కమిటీ కో–ఆర్డినేటర్ గౌని నర్సింహ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా స్వాగత వేడుకలు

**-విద్యార్థులు లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలి**



**భువనగిరి,ప్రజాదర్బార్ సెప్టెంబరు 12:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడి చదివితే విజయాన్ని సాధించవచ్చని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ అన్నారు. భువనగిరిలోని వై.ఎస్.ఆర్. గార్డెన్‌లో శనివారం కళాశాల నూతన విద్యార్థుల స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి,రవికుమార్, కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్,రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ,కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్,కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ ,సమయపాలన,కమ్యూనికేషన్




నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వక్తలు సూచించారు. ఇంటర్మీడియట్ దశ భవిష్యత్తుకు కీలకమని,ఇప్పటి నుంచే లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రిన్సిపల్ అంబోజు మల్లేశ్ మాట్లాడుతూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు అధ్యాపక బృందం కృషి చేస్తోందనా న్నరు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు కొండలు రెడ్డి,సంతోష్,మురళి,స్టీఫెన్,శ్రీకాంత్, శైలేష్, ప్రవీణ్,దీపిక, భవిత, అనూష, శ్రీలత, మమత,పర్వీన్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**నిజాంసాగర్ (జుక్కల్), సెప్టెంబర్ 12, ప్రజాదర్బార్:**ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్ అన్నారు. శనివారం మహ్మద్‌నగర్ మండలంలోని బూర్గుల్, గున్కుల్ గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఓటర్లు సమర్పించిన సంబంధిత పత్రాలను పరిశీలించడంతో పాటు వివరాల నమోదు, దరఖాస్తుల పరిశీలన జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. అనంతరం



బూర్గుల్ గ్రామంలోని టీకాల కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. సబ్ సెంటర్ లో అందుతున్న సేవలు, కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆరోగ్య కార్యకర్తలు సునీత,సత్యమ్మ లను ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంట మహ్మద్‌నగర్ తహసీల్దార్ లత,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గంగి రమేష్ యాదవ్,సర్పంచ్ గజ్జల జీవన్,పంచాయతీ కార్యదర్శి అంజయ్య పాల్గొన్నారు.

# చదువుకొని ప్రయోజకులు కావాలి

## - భద్రాచలం వాసి కొసరాజు రామ్మోహన్ - వనవాసీ విద్యార్థులకు వితరణల అందజేత

**చర్ల, సెప్టెంబర్ 12 ( ప్రజా దర్బార్ ) :** విద్యార్థులు చదువుకొని ప్రయోజకులు కావాలని ఇందుకు గాను ఇప్పటి నుండే ఖచ్చితమైన ప్రణాళిక రూపొందించుకోవాలని భద్రాచలం పట్టణానికి చెందిన కొసరాజు రామ్మోహన్ అన్నారు. తన మనవడు, కొసరాజు గోపికృష్ణ – శైలజ దంపతుల కుమారుడు సాయి గగన్ జన్మదినం సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం, శబరి బాలికా నిలయ విద్యార్థులకు స్టీల్ బోజన ప్లేట్స్, పండ్లు, పెన్నులు, బిస్కట్స్ ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన సమావేశంలో రామ్మోహన్ విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడాను. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తాము ఏమి కావాలో చిన్ననాటి నుండే లక్ష్యాన్ని నిర్దేసించుకొని ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించవచ్చని అన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ తమను ఎంతగానో ఆకట్టుకుందని అందుకే మనవడి జన్మదినం సందర్భంగా వితరణ అందచేసినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ చదువులపై శ్రద్ద పెట్టి సంస్దతో పాటు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ వనవాసీ విద్యార్థులకు దాతలు అందచేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకొని దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా చదువుపై దృష్టిసారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని అన్నారు. విద్యతోనే వినయం విదేయత వస్తుందని, కుటుంబంలో ఒక్కరు చదువుకొని జీవితంలో స్దిరపడితే ఆకుటుంభం మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అందుకే తాను విద్యపై దృష్టిసారించి పేద విద్యార్థులకు సహకారమందించడంతో పాటు వారిని ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. వనవాసీ సంస్ద ఏ ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం పొందదని, కేవలం దాతల ద్వారానే నడుస్తుందన్నారు. గిరిజనుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి కొరకు పాటుపడే సంస్దకు దాతలు తమవంతు సహకారమందించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో రామ్మోహన్ సతీమణి రమాదేవి, నిలయ కమిటీ ఉపాద్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ లు వరలక్ష్మి, సంతోష్ పాల్గొన్నారు.

**శబరి బాలికలకు దుస్తుల పంపిణీ**

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని చర్లలోని వనవాసీ శబరి



బాలికా విద్యార్థి నిలయ బాలికలకు వస్త్ర వ్యాపారి గుండెల రమేష్ – రత్నకుమారి దంపతులు దుస్తులను పంపిణీ చేసారు. శనివారం కొమరం భీం విద్యాలయంలో కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రంలో వనవాసీ తరపున మొట్టమొదటి బాలికా విద్యార్థి నిలయం చర్లలో ప్రారంభించామని తెలియచేసారు. గిరిజన విద్యార్దుల సంక్షేమం, అభివృద్ధికి వనవాసీ అనేక సేవ కార్యక్రమాలను చేస్తోందన్నారు. ఇందులో బాగంగానే బాలికల కొరకు వసతి గృహం ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. విద్యార్దినిలు ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రమేష్ దంపతులతో పాటు గోగికార్ రాంలక్ష్మణ్, వరలక్ష్మి, సంతోష్ పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాల తయారీలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు




**సదాశివనగర్: ఆగస్ట్ 12 ప్రజాదర్బార్ :**పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే ఉద్దేశంతో తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివనగర్ విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నారు. విద్యార్థులు స్వయంగా మట్టిని సేకరించి, వివిధ ఆకృతుల్లో విగ్రహాలను రూపొందిస్తు న్నారు. సంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ, పర్యావరణా నికి హాని కలిగించని సహజ పదార్థాలతో విగ్రహాల తయారీ చేపట్టడం అభినందనీయమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో కళాత్మక నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనా విధానం, పర్యావరణంపై బాధ్యత పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులు అభినందించారు.

# మైహోమ్ జువెల్ అపార్ట్మెంట్స్ లో

## - ప్రస్తుత సొసైటీ కార్యవర్గం వైదొలగాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష

**శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :** మదీనగూడలోని మైహోమ్ జువెల్ అపార్ట్మెంట్స్ కు చెందిన కొందరు సొసైటీ సభ్యులు ప్రస్తుతం వున్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితో పాటు ఇతర ముఖ్యులు నిబంధనలను తుంగలో తొక్కి నిరంకుషత్వంగా నిర్ణయాలు తీసుకోవడం పట్ల నివాస ఓనర్లు కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేశారు. కాగా ఈ విషయమై శనివారం మైహోమ్ జువెల్ అపార్ట్మెంట్స్ ఆవరణలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ సభ్యులు మాట్లాడుతూ మైహోమ్ జివెల్ ఏర్పడిన తరువాత 2016 మంది సభ్యుల ఓనర్స్ సొసైటీ ఏర్పడిందని పాలన సౌలభ్యం కొరకై మెయింటెనెన్స్ కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ప్రస్తుత కమిటీ పనితీరు అభ్యంతరకరంగా ఉందన్నారు. ప్రస్తుత అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ, కోశాధికారి తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఒక కోటరీగా ఏర్పడి నివాసిత ఓనర్ల ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తూ యాజమాన్య హక్కులు, ధ్రువీకరణ పత్రాలు లేని 869 మంది వ్యక్తులను అనధికారికంగా సొసైటీలో చేర్చుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాక తమకు అనుకూలమైన బైలాస్ రూపొందించి అసలైన నివాసత ఓనర్ల సమక్షంలో సమావేశాలు నిర్వహించకుండా అనధికారికంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇతర సభ్యుల అనుమతి లేకుండానే కమిటీ వాళ్లు నిర్ణయాలు తీసుకోవడమే కాక మెయింటినెన్స్ మూలధనాన్ని అనవసరంగా ఖర్చు చేస్తున్నారని దీనిపై కోర్టు నుంచి స్టే ఆర్డర్




కూడా తెచ్చామన్నారు. మైహోమ్ జువెల్ అపార్ట్మెంట్స్ లో మొత్తం 2016 మంది , ఓనర్లు సభ్యులుగా ఉన్నప్పటికీ సొసైటీ లో కనీసం 20 శాతం సరైన సభ్యుల హాజరు, మద్దతు కచ్చితంగా ఉండాలని లేనిపక్షంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదని నియమం ఉన్నప్పటికీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇట్టి అవకతవకలు, అక్రమ కార్యకలాపాలపై జిల్లా సహకార అధికారికి ఫిర్యాదులు సమర్పించామని, కోర్టు కూడా సదరు కమిటీపై స్టే ఆర్డర్ కూడా విధించిందని కనుక తక్షణమే సొసైటీ అధ్యక్షుడు జనరల్ సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ, ట్రెజరర్ వారి పదవులకు స్వచ్ఛందంగా రాజీనామా చేసి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయుడానికి సహకరించాలని సొసైటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.రామస్వామి, ఎల్ ఎన్ రావు, డా.మురుగేశన్, పి. మహేందర్, సిహెచ్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న కమిటీ అధ్యక్షులు ఇమ్మడి రాజా, కార్యదర్శి పొట్లూరు శివకుమార్, సహకార్యదర్శి ఎస్. సుధీర్ , కోశాధికారి సుబ్రహ్మణ్య గుప్తాలను వివరణ కోరగా వారు ప్రతీదీ వారి సమక్షంలోనే జరిగిందని తెలిపారు. సొసైటీ సభ్యుల ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

# యువత క్రీడలపై దృష్టి సారించాలి..

## - రిటైర్డ్ అడిషనల్ ఎస్ పి రవికుమార్

**బెల్లంపల్లి టౌన్ సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్ ):**యువత మత్తు పదార్థాలకు,సెల్ఫోన్ వ్యసనానికి దూరంగా ఉంటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్ సూచించారు.క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో జరిగిన 11వ బాలుర రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రస్తుత కాలంలో యువతలో మత్తు పదార్థాల వినియోగం,సెల్ఫోన్లపై అధికంగా ఆధారపడటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు.గంటల తరబడి సెల్ఫోన్లకు పరిమితమవడం వల్ల శారీరక శ్రమ తగ్గడంతో పాటు ఏకాగ్రత,ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.మత్తు పదార్థాల జోలికి వెళ్లడం వల్ల యువత భవిష్యత్తు నాశనం కావడమే కాకుండా,కుటుంబాలు ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.యువత తమ ఖాళీ సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు.క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం,క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు.యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు కుటుంబం ,విద్యాసంస్థలు, పోలీస్ శాఖ,క్రీడా సంఘాలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉ



ండి,సెల్ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసుకుని క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుంటే యువత ఆరోగ్యవంతమైన,క్రమశిక్షణతో కూడిన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని ఆయన సూచించారు.ఈ రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీల పరిశీలకులుగా తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనార్దన్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకులుగా జిల్లా డివైఎస్ఓ హనుమంతు వ్యవహరిసు న్నారు.ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఇండియా ఉపాధ్యక్షులు శోభన్ బాబు,సాఫ్ట్ బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,ఉపాధ్యక్షులు బి వేణుగోపాల్,సంయుక్త కార్యదర్శి నాగిరెడ్డి జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి కిరణ్ కుమార్,ఆర్గనైజింగ్ కార్యదర్శి బి వెంకటేష్,పి.ఈటిలు కిన్నెర పద్మ,నిట్టూరి సంతోష్ కుమార్ ,యాదగిరి, సీనియర్ క్రీడాకారులు జిశాన్,సాజన్,వెంకటేష్,కమల్, డానియల్,అంజని ప్రసాద్,నిఖిల్, శ్రీకర్,ప్రభాస్,శ్రీహర్ష,బూర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం.. పాఠశాలలోనే బ్యాంకింగ్ సేవలు

## -ఎస్బిఐ జీరో బ్యాలెన్స్ ఖాతాల ప్రారంభం.. ఆధార్ అప్డేట్కు ప్రత్యేక ఏర్పాట్లు

**జైనూర్,సిర్పూర్(యు), ప్రజాదర్బార్ న్యూస్, సెప్టెంబర్ 12:** విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సులభంగా, సకాలంలో అందేలా కోహినూర్–కే ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు)లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండో శనివారం సెలవు రోజైనప్పటికి పాఠశాలలోనే అవసరమైన సేవలను అందుబ ాటులోకి తీసుకువచ్చి విద్యార్థులకు ఎస్బిఐ జీరో బ్యాలెన్స్ బ్యాంకు ఖాతాల ప్రారంభ కార్యక్రమాన్ని చేపట్టారు.ఎస్బిఐ అనుసం ధాన మీసేవ నిర్వాహకుల సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు తెరిచారు. ప్రభుత్వ పథకాల ద్వారా అందే ఆర్థిక సహాయం నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమయ్యేల ప్రతి విద్యార్థికి బ్యాంకు ఖాతా ఉండేలా పాఠశాల యాజమాన్యం చర్యలు చేపట్టింది. అలాగే విద్యార్థులకు అవసరమైన కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకున్నారు.అదేవిధంగా విద్యార్థుల ఆధార్ వివరాలను నవీకరించేందుకు పాఠశాల ప్రాంగణంలోనే ఆధార్ అప్డేట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో బ్యాంకు ఖాతాలు,ఆధార్ తదితర సేవల కోసం విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయింది.



పాఠశాలలోనే సేవలు అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు సమయం,ఖర్చు ఆదా కావడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందడంలో మరింత సౌలభ్యం కలుగుతుందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా డిప్యూటి వార్డెన్ ఆడే భాగ్యలక్ష్మి,పిడి కనక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా పాఠశాల స్థాయిలోనే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు ఆర్థిక భద్రత,డిజిటల్ బ్యాంకింగ్పై అవగాహన కల్పించడం,ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందేలా చేయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

# నాపై వస్తున్నా ఆరోపణలన్ని అవాస్తవాలు

## - నెల్లి రమేష్

**బెల్లంపల్లి టౌన్ సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్ ):**తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ తనను, తన కుటుంబాన్ని మానసికంగా వేధించడం సరికాదని బెల్లంపల్లి పట్టణంలోని 12వ వార్డు కాలెక్ట్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నెల్లి రమేష్ అన్నారు. తనపై బూసి రాజన్న, అతని కుటుంబ సభ్యులు సోషల్ మీడియాలో చేస్తున్న ఆరోపణలు, అసత్య ప్రచారాలు పూర్తిగా నిరాదారమైనవని అన్నారు. 2020 సంవత్సరంలో తన భార్య కౌన్సిలర్ గా ఉన్న సమయంలో బూసి రాజు అనే వ్యక్తి మరో తాపీ మేస్త్రి రమణ అనే వ్యక్తిని తీసుకొని తన వద్దకు వచ్చి ఇల్లు కట్టుకుంటానని అందుకు సంబంధించి అగ్రిమెంట్ రాసుకోవడం జరిగిందన్నారు. అందులో తను ఒక సాక్షిగా మాత్రమే సంతకం చేశానని తెలిపారు. అనంతరం వారి మధ్య సయోధ్య కుదరక 2023లో ఇంటి నిర్మాణ పనులు నిలిపివేసి మరొక బిల్డర్, మరొక మేస్త్రి సమక్షంలో మరో అగ్రిమెంట్ రాయించుకోవడం జరిగిందన్నారు. ఇది కేవలం బూసి రాజు ఆయన మేస్త్రి కి సంబంధించిన విషయమే తప్ప తనకు ఈ విషయంలో ఎలాంటి సంబంధం లేదని అన్నారు.



ఇంటి నిర్మాణ విషయంలో చేసిన అప్పుకు బ్యాంకులో బూసిరాజు లోను తీసుకోవడం జరిగిందన్నారు. లోను ఇప్పించేందుకు తాను సహకారం మాత్రమే అందించానని అన్నారు. తాను ఎక్కడైనా బూసి రాజు వద్ద రూపాయి నగదు తీసుకున్నట్లు నిరూపిస్తే ఎలాంటి చట్టపరమైన చర్యల కైనా తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. తనను రాజకీయంగా అనగదొక్కెందుకే కొంతమంది తనపై రాజకీయంగా బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, వారి ప్రతి ఒక్కరి చిట్టా బయటపెడతానని నెల్లి రమేష్ హెచ్చరించారు.

# త్రీ ఫేస్ కరెంట్ కోసం సబ్స్టేషన్ ముందు రైతుల ధర్నా

**నిజాంసాగర్ (జుక్కల్), సెప్టెంబర్ 12, ప్రజాదర్బార్:**వ్యవసాయానికి త్రీ ఫేస్ విద్యుత్ సక్రమంగా సరఫరా చేయడం లేదని ఆరోపిస్తూ రైతులు శనివారం నిజాంసాగర్ మండలం మంగ్లూర్ గ్రామంలోని 33/11 కేవీ సబ్స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు.వెల్గనూర్, నర్సింగ్రావుపల్లి,మంగ్లూర్ గ్రామాలకు చెందిన రైతులు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయానికి త్రీ ఫేస్ విద్యుత్ సక్రమంగా అందకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వ్యవసాయ రంగానికి రోజుకు ఆరు గంటల పాటు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపించారు. విద్యుత్ సరఫరాను సక్రమంగా అందించి 4వేల ఎకరాల పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.అనంతరం రైతులు మంగ్లూర్ గేట్ వద్ద సంగారెడ్డి--నాందేడ్



161వ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ధర్నా చేయడంతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి.సమాచారం అందుకున్న నిజాంసాగర్ ఎస్ఐ శివకుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి సముదాయించి ఆందోళన విరమింప చేశారు. అనంతరం రైతులు ఆందోళనను విరమించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలరైతులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసులపై స్పందించండి.. పత్రాలు సకాలంలో అందించండి

## -బిఎల్ఓలు,బిఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి: ఆర్డీఓ లోకేశ్వరరావు

**జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, సెప్టెంబర్ 12:** ఎస్ఐఆర్ ఓటరు జాబితా ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సకాలంలో సమర్పించాలని ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వరరావు సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఓలు,బిఎల్ఏలు సమన్వయంతో పనిచేసి ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.జైనూర్ మండల కేంద్రంలో శనివారం నోటీసులు అందుకున్న ఓటర్లకు పత్రాల సమర్పణపై నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బిఎల్ఓలు,బిఎల్ఏలతో ఆర్డీఓ లోకేశ్వరరావు సమావేశమయ్యారు. నోటీసులు అందుకున్న ఓటర్లను వ్యక్తిగతంగా సంప్రదించి,సమర్పించాల్సిన పత్రాల వివరాలను తెలియజేయాలని సూచించారు. అవసరమైన పత్రాలను సేకరించి, సంబంధిత వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోని ఓటర్లకు సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బిఎల్ఓలు,బిఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని



ఆర్డీఓ సూచించారు. ఓటర్లు కూడా నోటీసులను నిర్లక్ష్యం చేయకుండా అందులో సూచించిన పత్రాలను నిర్ణీత సమయంలో సమర్పించాలని కోరారు.అనంతరం పవర్ గూడ, జైనూర్లో పర్యటించిన ఆర్డీఓ నోటీసులు అందుకున్న ఓటర్లను కలిసి పత్రాల సమర్పణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆడ బీర్షావ్,ఆర్ఐ మోహన్,బిఎల్ఓలు, బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి గల్ఫ్ అసోసియేషన్ అండ

**జన్నారం , సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్)**ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో మృతి చెందిన చిట్యాల భీమేష్ తల్లి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ తరఫున మృతురాలి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసి, కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సమయంలో గల్ఫ్ అసోసియేషన్ కుటుంబానికి తోడుగా ఉంటుందని సభ్యులు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు మగ్గిడి తిరుపతి, సభ్యులు చిట్యాల రాజు, చిట్యాల



శేఖర్, గుమ్మల లింగేశ్వర్, గుమ్మల గంగన్న, సుందిల్ల రాజన్న, ఎర్రోళ్ల ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

# డబ్బుల కోసం బెదిరింపులా.. యువకుడి ఆత్మహత్య

**ప్రజా దర్బార్, ముదిగొండ సెప్టెంబరు 12 :-** డబ్బుల కోసం కొందరు వ్యక్తులు బెదిరించడంతో మనస్తాపానికి గురై తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని ముదిగొండకు చెందిన మెట్టల గోపయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన కుమారుడు మెట్టల వినయ్కుమార్ (21) శుక్రవారం రాత్రి 7.30 గంటలకు ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిపారు.నూకల నాగేశ్వరరావు, ఎం.డి. అజీజ్ తన కుమారుడిని డబ్బుల కోసం బెదిరించారని, డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని హెచ్చరించినట్లు గోపయ్య ఫిర్యాదులో ఆరోపించారు. ఈ వేధింపుల కారణంగానే తన



కుమారుడు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. వినయ్కుమార్ తన ఆత్మహత్యకు గల కారణాలను పేర్కొంటూ ఓ పత్రం రాసి ఉంచినట్లు తెలిపారు.తన కుమారుడి మృతికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గోపయ్య పోలీసులను కోరారు. సీఐ మురళి ఆదేశాల మేరకు ఎస్ఐ హరిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నూకల నాగేశ్వరరావు, ఎం.డి. అజీజ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# వినాయక చవితి వేడుకలకు పక్కా ఏర్పాట్లు చేసుకోవాలి

**- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: ఎస్ఐ విజయ్ సింహారెడ్డి**



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్)** రానున్న వినాయక చవితి వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నపురెడ్డిపల్లి మండలం ఎస్ఐ విజయ్ సింహారెడ్డి సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ప్రతి గణేష్ మండప నిర్వాహకులు పోలీస్ శాఖతో పాటు సంబంధిత శాఖల నుంచి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన వైరింగ్, తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద రాత్రి వేళల్లో కమిటీ సభ్యులు, వాలంటీర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వినియోగాన్ని తగ్గించాలని కోరారు. డీజేలు, భారీ శబ్దాలతో కూడిన లౌడ్‌స్పీకర్ల వినియోగంలో నిబంధనలు పాటించాలని, విద్యార్థులు, వృద్ధులు, ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు. శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులకు నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని ఎస్ఐ కోరారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వాహకులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్సవాలకు పూర్వ వైభవం తీసుకురావాలి: వినాయక ఉత్సవ కమిటీ



**వికారాబాద్ జిల్లాప్రతినిధి, సెప్టెంబర్11(ప్రజాదర్బార్)** అనంతచతుర్దశి సందర్భంగా ఈ నెల 25న వికారాబాద్ పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు వినాయక ఉత్సవ కమిటీ సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు శనివారం వికారాబాద్ రామ మందిరంలో ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యుడు మాదవరెడ్డి, గౌరవ అధ్యక్షుడు చిగుళ్లపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ... వినాయక ఉత్సవాలకు పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. నిమజ్జన శోభాయాత్రను క్రమబద్ధంగా నిర్వహిస్తూ ఈ నెల 25న సాయంత్రం 5 గంటల వరకు వికారాబాద్ కొత్తగంజ్‌లోకి వినాయక విగ్రహాల శోభాయాత్ర చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో పాటు మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సహకారం తీసుకుంటూ, పోలీసు అధికారులకు పూర్తి సహకారం అందించి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని తెలిపారు. ప్రజలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో వ్యవహరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వినాయక చవితి అనంతరం మరో సమావేశాన్ని ఏర్పాటు చేసి వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులను ఆహ్వానించి తదుపరి కార్యాచరణపై చర్చిస్తామని వెల్లడించారు. డీజే విషయంలో కూడా సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, అర్చకులు కృష్ణ పంతులు, బీఆర్ఎస్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేణు, బీజేపీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అనిల్, నాయకులు శివరాజ్, ప్రశాంత్, యాష్కి శిరీష, సురేష్, మల్లికార్జున్, దత్తు, శ్రీధర్ రెడ్డి, మధుకర్, వివేకానందరెడ్డి, సురేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలి..!

**- కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు రోడ్లు ఎక్కుతున్నారు**

**- ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు**




**హుస్నాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్)**:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు ఐలేని మల్లికార్జున్‌రెడ్డి ఆరోపించారు. రైతులకు 24 గంటల కరెంటు ఇస్తామని చెప్పి మోసం చేసిందని కనీసం 10 గంటలకు కూడా సరఫరా చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదని ఆయన ఆరోపించారు. నాణ్యమైన కరెంటు ఇవ్వకపోవడంతో మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఉన్న కొద్దిపాటి భూమిలో పంటలు వేసుకుంటే కనీసం వ్యవసాయ భాయి వద్ద ఉన్న నీళ్లతో సాగు చేసుకుందామనుకుంటే సరిపడా కరెంటు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆయన అన్నారు. అసలే వర్షాభావం తక్కువ ఉండి కరువు కాటకాలతో తల్లడిల్లుతున్న రైతన్నలకు కరెంటు హరిగోస పెడుతుందని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులకు సరిపడా నాణ్యమైన 24 గంటల కరెంటు సరఫరా చేయాలని ప్రభుత్వానికి మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సుద్దాల చంద్రయ్య, చిత్తారి శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, యాస శ్రీనివాస్ ,ఇంద్రల సారయ్య, ఇరుగు రమేష్, గుగులోతు తిరుపతి నాయక్, పెట్టుగడి కనకరాజు, సమ్మయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అంకం కరుణ



**జన్నారం, సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్)**మండలంలోని అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న అంకం కరుణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు--2026 అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), డీఈవో చంద్రయ్యతో పాటు ఇతర ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. తన సర్వీస్ కాలంలో విద్యార్థులకు అందించిన సేవలు, పాఠశాల అభివృద్ధికి చేసిన కృషి, విద్యార్థుల నమోదు సంఖ్య పెంపునకు తీసుకున్న ప్రత్యేక చర్యలను గుర్తించి ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అంకం కరుణ పాఠశాలలో విద్యార్థులకు వినూత్న పద్ధతుల్లో బోధన అందిస్తూ, డిజిటల్ తరగతులను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి కృషి చేస్తున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డుకు ఎంపికైన కరుణను మండల విద్యాధికారి బి. రాజేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్. విజయ్ కుమార్, పీఆర్టీయూ అధ్యక్షుడు కట్ట రాజమౌళి, కార్యదర్శి అనుముల రాజన్న అభినందించారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ, ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్య అందించడమే తన ధ్యేయమని తెలిపారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన అధికారులు, సహచర ఉపాధ్యాయులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాంలో భాగంగా.....

**- పాఠశాలలో విద్యార్థుల సెల్ఫీల సందడి ....**




లక్సెట్టిపేట సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్ )లక్సెట్టిపేట పట్టణం బస్టాండ్ సమీపంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు సెల్ఫీల తో సందడి చేశారు. ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషనల్ లిట్రస్ అండ్ న్యూమరాసి) ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్య జ్ఞానం ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. దీంట్లో భాగంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ స్టాండ్ లో విద్యార్థులు ఫోటోలు దిగుతూ సందడి చేశారు. మూడు నుండి తొమ్మిది సంవత్సరాల పిల్లలకు ప్రాథమికంగా చదవడం రాయడం చిన్నచిన్న లెక్కలు చేయడం నేర్పించడమే కాకుండా, అక్షరాలను గుర్తించడం చిన్న చిన్న పదాలను స్పష్టంగా చదవడం, అర్థం చేసుకోవడం సొంతంగా చిన్న వాక్యాలు రాయ గలగడం ఈ ప్రోగ్రామ్ యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శైలజ, పాఠశాల హెడ్మాస్టర్ కొంజర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మాదిగ జర్నలిస్టు మూడో మహాసభ. మాజీ రాష్ట్ర మాదిగ జనరేషపురం మూడో మహాసభ ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య,






**ఆమనగల్ సెప్టెంబర్ 12 ప్రజా దర్బార్**రాష్ట్ర మాదిగ జర్నలిస్ట్ ఫోరం మూడో మహాసభలకు మాజీ ఉప ముఖ్యమంత్రి తాడికొండ రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మాది కులాలు జనాభా ప్రథమ స్థానంలో మాదిగలేనని ప్రధానంగా గ్రామాల్లో దండోరతో మాదిగ జర్నలిస్టుగా . పేరు ఉన్నటువంటి కులం మాది కులమని ఎన్నో అవస్థలు బడి ఆనాడే ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు పోరాడే మనం మాదిగల యొక్క ఆత్మ గౌరవాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మాదిగ యొక్క అస్తిత్వం కులతత్వం అన్ని కులాల్లో మాదే గాకులమే ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు ఎప్పుడైనాను అందరూ ఐక్యమత్యంతో ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి ఒక ప్రథమ విలేకరులుగా పత్రికలు ఎక్కువ ప్రారంభించడం వలన మాదిగ కులాలకు తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడే విలేకరి పత్రిక విలేకరుగా అవకాశం కల్పించడం జరిగినదనే చేయడం జరిగినదని ఆనాటి నుండి గతంలో ఉన్న వర్గాలకే విలేకరిగా చేయడం జరిగినదనే కలంకార రాష్ట్రం వచ్చినప్పుడే మాదిగ కులస్తులకు కులస్తులకు విలేకరి ఇవ్వడం జరిగినదని వారు తెలిపారు అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినానో మాదిగ కులస్తులకు న్యాయం చేసేలా పత్రికలు న్యాయం జరిగినప్పుడు వారికి మద్దతుగా వార్తలు రాసే విధంగా మాదిగ జర్నలిస్టులో సహాయ సహకారాలు పత్రికలో వార్తలు రాయాలని మన బిడ్డలు విద్యాభ్యాసం చేసినప్పుడు మంచి మార్కులు వచ్చినప్పుడు మనం మన విద్యార్థులు విద్యార్థులను మనమే మన వార్తలు రాసి సమాజంలో మంచి గౌరవం లభించేలా మనమే మన కులాన్ని ఎగుతలకు సహాయ సహకారము లభించేలా చూసేలా మనము ఎల్లప్పుడూ కుల వ్యవస్థ పైన వ్యవస్థ పైన రాజ్యాంగ వ్యవస్థ పైన రాజ్యాంగం కించపరిచే వారిని పత్రికలో కచ్చితంగా వార్తలు రాయాలని వారు సూచించారు ఇవాళ అనారోగ్యంతో మరణించినటువంటి రాజేందర్ కుటుంబానికి ఆయన సతీమణి చిత్రపటానికి రాష్ట్ర నాయకులు కార్యవర్గం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బూర్గుల నాగేందర్. ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్ .రాష్ట్ర కార్యదర్శి దుబ్బ నాగేష్. సంచు లింగయ్య ప్రేమ్ కుమార్ గౌరవ అధ్యక్షులు బాలయ్య రాష్ట్ర నాయకులు రాజు. రామస్వామి రాష్ట్ర ఉపాధ్యక్షుల కంబాలపల్లి రాములు.దేవరాజ్. సదన్న. వెంకటస్వామి నాగర్ కర్నూల్ నాగరాజు .పురుషోత్తం. అన్ని జిల్లాల మాదిగ జర్నలిస్టులు మహాసభకు హాజరైనారు కార్యక్రమము ఎంతో ఓపికతో వచ్చినటువంటి జర్నలిస్టులకు రాష్ట్ర అధ్యక్షులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఎంతో కలిసిమెలిసి ఉండాలని ఆ ప్రభుత్వపరంగా ప్లాట్లు . అక్రిడేషన్. కార్డ్స్. ఆర్టికల్ 19 ప్రకారం శ్వేశాస్త్రం స్వేచ్ఛ సంఘాలు ఏర్పాటు చేసే పత్రికలు ఏర్పాటు చేశారు అందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగపరంగా వర్తిస్తాదని పురుషోత్తం తెలియజేశారు

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**- వైరా సీఐ వెంకట ప్రసాద్**



**ప్రజా దర్బార్ చింతకాని సెప్టెంబర్ 12...(ప్రతినిధి)** చింతకాని మండలంలోగణేష్ ఉత్సవాల నిర్వహణలో నిర్వాహకులు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని వైరా సీఐ వెంకటప్రసాద్ సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గణేష్ ఉత్సవకమిటీలు, మండప నిర్వాహకులు, డీజే సౌండ్ సిస్టం యజమానులతో చింతకాని పోలీస్ స్టేషన్లో ఎస్సై నరేష్ తో కలిసిసమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించడం, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం, విద్యుత్ భద్రతా చర్యలు తీసుకోవడం, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదన్నారు. లౌడ్ స్పీకర్ల వినియోగంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దం చేయరాదని స్పష్టం చేశారు. శోభయాత్ర, నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలు, మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతకాని ఎస్సై జి. నరేష్, ఏఎస్సైలు లక్ష్మణ్ చౌదరి, సువర్ణబాబు, సిబ్బంది, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# నాటు సారా కోరల్లో పాతచర్ల యువత!

**- ముప్పై ఏళ్లు దాటకుండానే మృత్యువాత పడుతున్న యువకులు - విచ్చలవిడిగా సారా విక్రయాలు.. పట్టించుకోని అధికారులు? - అబ్కారీ శాఖ అసలు ఉందా? లేదా? అంటూ ప్రజల ఆగ్రహం**

చర్ల సెప్టెంబర్ 12(ప్రజాదర్బార్ ) : నాటు సారా మహమ్మారి పాతచర్ల ప్రజలను పట్టి పీడిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాతచర్ల గ్రామంలో నాటుసారాకు బానిసగా మారిన ఓ యువకుడు అనారోగ్యంతో శనివారం ప్రాణాలు కోల్పోయాడు. నాటుసారా విచ్చలవిడిగా లభిస్తుడడంతో నాటు సారాకి బానిసలుగా మారుతున్న యువత అనారోగ్యం బారినపడుతూ చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్నారు. 30 ఏళ్లు కూడా నిండకముందే యువకులు మృత్యువాత పడుతుండటంతో కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలకు పోషించాల్సిన యువత సారా మత్తుకు బానిసలుగా మారుతున్నారు. ఇదిలా ఉంటే పాతచర్లలో నాటు సారా విక్రయాలు బహిరంగంగానే జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సుమారు ఒక్క పాతచర్లలోనే 10కి పైగా సారా అమ్మేవారు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సారాయి ఎక్కడి నుంచి వస్తోంది? ఎవరు విక్రయిస్తున్నారు? తెలిసి కూడా ఆప్కారి శాఖ పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. అక్రమ సారా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే మరింత మంది యువకుల జీవితాలు నాశనం అయ్యే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. నాటు సారా విక్రయాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అబ్కారీ శాఖ అధికారులు గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టి, నాటు సారా తయారీ, విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అధికారులు ఇప్పటికైనా స్పందించి పాతచర్లలో నాటు సారా విక్రయాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు......

# మహాదేవపూర్ గ్యాస్ ఏజెన్సీని జిల్లా కేంద్రానికి తరలించడం వెనుక కుట్ర ఏంటి?

**- బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్ కుమార్**



**మహాదేవపూర్, ప్రజాదర్బార్ , సెప్టెంబర్ 12,**మహాదేవపూర్ మండల ప్రజలకు అందుబాటులో ఉన్న గ్యాస్ ఏజెన్సీని జిల్లా కేంద్రానికి తరలించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో అధికారులు, సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రజలకు సమాధానం చెప్పాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. మండల ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సింది పోయి, ఇప్పటికే అందుబాటులో ఉన్న సేవలను దూరం చేయడం ఏ విధమైన ప్రజాపాలన అని ప్రశ్నించారు. గ్యాస్ ఏజెన్సీని జిల్లా కేంద్రానికి తరలిస్తే మహాదేవపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అదనపు ఖర్చులు, ప్రయాణ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు,"ప్రజలకు సేవలు దగ్గర చేయాల్సిన సమయంలో గ్యాస్ ఏజెన్సీని దూరం చేయడం ఎందుకు? దీని వెనుక ఎవరి ప్రయోజనం ఉంది? ఎవరి ఒత్తిడితో ఈ నిర్ణయం తీసుకున్నారు?" అని వారు ప్రశ్నించారు. మహాదేవపూర్ ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీని తిరిగి మహాదేవ పూర్‌లోనే కొనసాగించేలా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే మహాదేవపూర్ మండల ప్రజల తరఫున బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేపడతామని బల్ల శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు.

# కష్టపడితేనే సమాజంలో గుర్తింపు. ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు




**దండేపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజా దర్బార్)** :ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేసి కష్టపడినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు, గౌరవం లభిస్తాయని దండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగర్ష్ రాజేశ్వరరావు పేర్కొన్నారు. ?జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన దండేపల్లి ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు అప్పాల మనోహర్‌ను శనివారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడాలని, అప్పుడే సమాజంలోనూ, తల్లిదండ్రుల్లోనూ చెరగని స్థానం లభిస్తుందని అన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రమోద్, రమేష్, లచ్చన్న, రామ్మోహన్ రావు, సత్యనారాయణ, తిరుపతి, రవీందర్, నరసింహులు, సృజన, ఫ్రాన్సిస్, వెంకటలక్ష్మి, రవి, సిఆర్‌పి నరసయ్యతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చామనడం నేరమా..

**- బిఆర్ ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు**



**చర్ల సెప్టెంబర్ 12 ప్రజా దర్బార్** కాంగ్రెసు ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలు చేయాలని ప్రజల కోసం పోరాటాలు చేస్తే అరెస్టులు సస్పెండ్సలు కుల రాజకీయాలు చేసి ప్రజల ను పక్క దారి పట్టిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెసు ప్రభుత్వం 6 గ్యారం టీలు 420 హామీలు 100 రోజుల్లో నెరవేర్చు తాము అని చెప్పి 1000 రోజులు అయిన అమలు చేయడం లేదు వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం నల్ల చొక్కాలతో నిరసన తెలుపుతూ అసెంబ్లీకి వెళ్ళుతున్నా ఎమ్మెల్యేలను ఎంఎల్సిలను అసెంబ్లీలోకి శాసన సభ సభ్యులను వెళ్ళనీయకుండా అడ్డుకొని పోలీసులతో కొట్టించడం మహిళలని చూడ కుండా చీరలు లాగడం ప్రజాస్వామ్యాని తుంగలో తొక్కి వీటి అన్నీటిని పక్క దారి పట్టించుటకు కుల రాజకీయాలు చేయడం తెలంగాణ రాష్ట్రం సాధించి దళితుల కోసం దళిత బంధు 10 లక్షలు ఇచ్చిన కెసిఆర్ మీదకి దళితులను పంపించడం ఎంతటి అన్యాయం కొంత మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కెసిఆర్ చావును కోరుకోవడం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఎటుపోతుంది గిరిజనుల కోసం 4 లక్షల 50 వేల ఎకరాల పోడు భూములకు లక్ష 50 వేల గిరిజనులకు పోడు భూములకు పట్టాలు మంజూరు చేశారు కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 3 సంవత్సరాల అయిన గిరిజనులకు చేసింది ఏమి లేదు బీసీలకు లక్ష రూపాయలు బీసీ బంధు యాదవులకు జాలర్లకు రజకులకు పద్మశాలీలకు రాష్ట్రంలో కులాల వారిగా కూడా జీవనోపాధి కలిపించాడు కెసిఆర్ జూన్ 2 న ఇందిరమ్మ ఇళ్లు లక్ష 50 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు గతంలో ఇచ్చిన ఇళ్లకు ఇంత వరకు లాస్ట్ ఫేమెంట్ లక్ష 60 వేలు లేవు ఆగష్టు 15 న వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు ఫెన్షన్లు ఎటు పోయాయి 60 సంవత్సరాలు నిండిన ముసలి వాళ్లు పెన్షన్లు వస్తాయని ఎదురు చూస్తున్నారు వారి ఆశ అందని ద్రాక్ష పండ్లులా ఉంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు ఉద్యోగులకు పిఆర్సీ లేదు డిఏ లు లేవు మహిళలకు తులం బంగారం లేదు 500 లకు గ్యాస్ లేదు ప్రతీ మహిళకు 2500 రూ లేవు రైతు కూలీలకు 12 వేలు ప్రతీ ఆటోడ్రైవలకు 12 వేలు లేవు కెటిఆర్ కిట్టు రైతు భీమా కళ్యాణ్ లక్ష్మి షాదిముబారాక్ పథకాలు అపేసారు ప్రజల గురించి కాని రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచన చేయకుండా స్వంత పార్టీ గొడవలతో కాలక్షేపం చేస్తున్నారు ప్రజల సమస్యల పై బిఆర్ఎస్ పార్టీ 7 రోజుల పోరాటం ప్రజల్లో చైతన్యం వచ్చింది బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరుపున హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము నిరంతరం ప్రజల కోసం పోరాటాలు చేస్తాము

# ఏచూరి సేవలు మరువలేనివి

**-సీపీఎం జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులు**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి,ప్రజాదర్బార్ సెప్టెంబరు 12:** దేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి పోషించిన పాత్ర మరువలేనిదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.డి. జహంగీర్ అన్నారు.సీతారాం ఏచూరి రెండో వర్ధంతి సందర్భంగా శనివారం భువనగిరిలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ మార్క్సిస్టు మేధావిగా,లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకు,శ్రమజీవుల హక్కుల కోసం ఏచూరి జీవితాంతం పోరాడారని కొనియాడారు.పార్లమెంటు వేదికగా ప్రజా సమస్యలను బలంగా వినిపిస్తూ పాలకపక్షాల విధానాలను ఎండగట్టిన గొప్ప పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందారని తెలిపారు.ఏచూరి లేని లోటు దేశ రాజకీయాల్లో ఇప్పటికీ కనిపిస్తోందని,ఆయన ఆశయాల సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దాసరి పండు,పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,నాయకులు గంధమల్ల మాతయ్య,వనం రాజు,బందెల ఎల్లయ్య,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు..క్రీడల్లోనూ రాణింపు

**-శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ విద్యార్థుల ప్రతిభ**



**భువనగిరి,ప్రజాదర్బార్ సెప్టెంబరు 12:** చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ ప్రధానోపాధ్యాయులు తోటకూరి యాదయ్య అన్నారు.భువనగిరి మండల స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14,అండర్-17 క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను శనివారం ఆయన అభినందించారు.అండర్-14లో యు.అక్షిత 600 మీటర్ల పరుగు,బి.రాకేష్ లాంగ్‌జంప్‌లో ప్రథమ స్థానాలు సాధించారు.అండర్-17లో టి.శిరీష షాట్‌పుట్‌లో,ఆర్.ధనుష్,బి.రుతిన్ కబడ్డీలో ద్వితీయ స్థానాలు సాధించారు.ఐ.జస్వంత్ అండర్-14 కబడ్డీ పోటీల్లో విజేతగా నిలిచారు.విద్యార్థుల ప్రతిభను అభినందించిన హెచ్‌ఎం తోటకూరి యాదయ్య,ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# విద్యుత్ సరఫరా కోసంరాజీవ్ రహదారిపై ధర్నా

**- సాగుకు 12 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని రైతుల డిమాండ్**



**కొండపాక (ప్రజాదర్బార్) సెప్టెంబర్ 12:**వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రోజున బందారం,అంకిరెడ్డిపల్లి, దర్గా, రాంపల్లి, దుద్దెడ గ్రామాలకు చెందిన రైతులు రాజీవ్ రహదారి దుద్దెడ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ సత్యం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ డిఈ తో మాట్లాడడం జరిగినది రేపటినుండి పాత పద్ధతి ప్రకారం విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు పలువురు మాట్లాడుతూ వ్యవసాయానికి నిర్ణీత సమయం మేరకు విద్యుత్ సరఫరా చేస్తున్నప్పటికీ తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పంటలకు కీలక దశలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో సాగునీరు అందక పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ బావులు, బోర్లపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ కోతలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. పగలు, రాత్రి సమయాల్లో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడటంతో పంటలకు సకాలంలో నీరందించలేకపోతున్నామని పేర్కొన్నారు.రైతులకు 12 గంటల పాటు నిరంతరంగా, కోతలు లేకుండా వ్యవసాయ విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే రాజీవ్ రహదారిపై రైతులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను వెంటనే నివారించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ కోఆర్డినేటర్ ర్యాగాల్ల దుర్గయ్య బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్ బీజేపీ మండల అధ్యక్షులు నీల సత్యం దుద్దెడ సర్పంచ్ మిద్దె శివకుమార్, అంకిరెడ్డిపల్లి సర్పంచ్ గాలి బాలయ్య నాయకులు తేలు అశోకు పిడిశెట్టి శ్రీనివాస్, రాసుల రంజిత్ గోనె శ్రీనివాస్, బాలాజీ, నీల వెంకటేష్ ఎలుక రాజిరెడ్డి గజ్వేల్ కర్ణాకర్ రెడ్డి గంగుల వెంకటేష్ బట్ట వెంకటేష్ మిద్దె చెంద్రమౌళి మిట్టపల్లి రాజు నీల హరీష్ మిద్దెచెంద్రమౌళి గగిల్లాపురం సాయి బాబు దుద్దెడ నరేష్ గౌడ్ పల్లె యాదగిరి ఐదు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పేదల గడపకే సంక్షేమ ఫలాలు

**- సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు వైద్య భరోసా**



**భువనగిరి,ప్రజాదర్బార్ సెప్టెంబరు 12:**ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు.ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చొరవతో 23వ వార్డుకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.72,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.గంగారం సత్తయ్యకు రూ.54 వేలు,కదారి గోపాల్‌కు రూ.7,500,కొండమడుగు యాదమ్మకు రూ.11 వేలు చొప్పున చెక్కులు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు వైద్య ఖర్చుల కోసం ఆస్తులు అమ్ముకునే పరిస్థితి రాకుండా ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో మజార్ బబ్లూ,బర్రె క్రాంతి,కదారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియూసి 327 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ లో చేరిన టిఆర్కెవిఎస్ యూనియన్ సభ్యులు



**హాలియా (ప్రతినిధి) సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్):**-ఐ.ఎన్.టి.యూ.సి 327 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుని తరుపున వారి హక్కుల కోసం యాజమాన్యంతో పోరాడి సాధించుచున్న విజయా లకు ఆకర్షితులై టి.ఆర్.వి.ఎస్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నుండి శంకర్, సత్యనారాయణ, రెడ్యానాయక్ లు శనివారం హాలియా ఆర్ అండ్ బి గెస్ట్హౌస్ నందు ఐఎన్టియూసి 327 ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వాన్ని స్వీకరించి చేరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ముఖ్య సలహాదారు ముత్తయ్య, జిల్లా అధ్యక్షుడు అమర్ కుమార్ రెడ్డి, డివిజన్ సెక్రెటరీ రాజేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్. అబ్దుల్ పాష,డివిజన్ ట్రెజరరీ సత్తార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.సోమశేఖర్, సబ్ డివిజన్ ప్రెసిడెంట్ జలంధర్, కంపెనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సలీం, కే. నాగరాజు, షేక్ రహీం, కొండల్, రాము, ఆదిరెడ్డి, గాలిబ్, సైదులు ఆధ్వర్యంలో కార్మికుని తరుపున వారి హక్కుల కోసం యాజమాన్యంతో పోరాడి సాధించుచున్న విజయా లకు ఆకర్షితులై యూనియన్ సభ్యత్వాన్ని స్వీకరించి చేరడం జరిగిందని శంకర్, సత్యనారాయణ, రెడ్యానాయక్ లు అన్నారు.

# బియ్యం దందాపై పోలీసుల ఉక్కుపాదం



**-324 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం**

**రాజాపేట,ప్రజాదర్బార్ సెప్టెంబరు 12:** అక్రమంగా తరలిస్తున్న 324 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని రాజపేట పోలీసులు,విజిలెన్స్--ఎన్‌ఫోర్స్‌మెంట్, సివిల్ సప్లైస్ అధికారులు సంయుక్తంగా పట్టుకున్నారు.ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాల మేరకు రాజాపేట మండలం సింగారం గ్రామం వద్ద వాహనాల తనిఖీలు చేపట్టగా పీడీఎస్ బియ్యంతో వెళ్తున్న లారీని అదుపులోకి తీసుకున్నారు .బియ్యాన్ని పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్యా దేవి సింగ్ సహాయంతో సిద్దిపేట వైపు తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.ఈ ఘటనపై రాజాపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించినా,నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని రాజాపేట ఎస్ఐ హెచ్చరించారు.

# వినాయక చవితి సందర్భంగా హైదర్‌నగర్‌లో బ్యాడ్మింటన్ పోటీలు

**- హోరాహోరీ పోరులో చందు నరహరి కైవసం చేసుకున్న విజేత ట్రోఫీ**



**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :** క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, వ్యక్తుల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందించడానికి దోహదపడతాయని, పండుగల వేళ ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా సమాజంలో సోదరభావం పెరుగుతుందని నిర్వాహకులు నాగరాజు యాదవ్ అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదర్‌నగర్ డివిజన్‌లోని ఎస్ఎల్వి ప్రో బ్యాడ్మింటన్ అకాడమీలో శనివారం బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. స్థానిక క్రీడాకారులు, అకాడమీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు విభాగాల్లో జరిగిన ఈ పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి.

ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్ ప్రేక్షకులను తీవ్రంగా ఆకట్టుకుంది. ఆఖరి పాయింట్ వరకు నువ్వా-నేనా అన్నట్లుగా సాగిన హోరాహోరీ పోరులో చందు నరహరి అద్భుతమైన ప్రతిభను కనబరిచి విజేతగా నిలిచారు. విజేతగా నిలిచిన చందు నరహరికి నిర్వాహకులు ప్రథమ బహుమతితో పాటు జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడా ప్రోత్సాహకులు విష్ణు యాదవ్, డాక్టర్ సురేందర్, అజయ్ చింతల, రామ్, నవీన్, ప్రవీణ్, ఆర్కే, సుధాకర్, సాయి, నరేష్, రమేష్, నాగరాజు యాదవ్, సురేంద్ర, దరియా, కిషోర్, బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# నకిలీ బ్యాంక్ గ్యారంటీలతో కోట్ల రూపాయల ప్రభుత్వ ధాన్యం మాయం

**రైస్ మిల్లు నిర్వాహకాలపై కేసు నమోదు – వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీనివాసరెడ్డి**



సూర్యాపేట జిల్లా/కోదాడ/ సెప్టెంబర్12(ప్రజాదర్బార్): కోదాడ పట్టణ పరిధిలోని? శ్రీ భువనేశ్వరి రైస్ కార్పొరేషన్ నిర్వాహకులు ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టించి, నకిలీ పత్రాలతో అధికారులను మోసగించిన భారీ అక్రమం వెలుగులోకి వచ్చింది. శనివారం కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి వివరాలు తెలుపుతూ ఖరీఫ్ 2022-23 సీజన్‌కు సంబంధించి మిల్లులో ఉండాల్సిన 1,202.480 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి, 805.662 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ బియ్యాన్ని ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్‌లో విక్రయించారు.తదుపరి సీజన్ కేటాయింపుల కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా (హబ్సిగూడ బ్రాంచ్) పేరిట రూ.3.05 కోట్ల నకిలీ బ్యాంక్ గ్యారంటీలు, నకిలీ ఈ-మెయిల్స్ సృష్టించి సివిల్ సప్లైస్ అధికారులకు సమర్పించారు.డివిజనల్ సివిల్ సప్లై అధికారి సదరు గ్యారంటీ పత్రాలను బ్యాంకుకు పంపగా, అవి నకిలీవని సెప్టెంబర్ 9న బ్యాంక్ యాజమాన్యం స్పష్టం చేసింది.?ఈ ఘరానా మోసానికి పాల్పడిన మిల్లు నిర్వాహకులు చల్ల అమరేందర్ (ఏ-1),చల్ల భాను ప్రకాష్ (ఏ-2),చల్ల సైదయ్య (ఏ-3), చల్ల శశికళ (ఏ-4), చల్ల కిరణ్ కుమార్ (ఏ-5)లపై బిఎన్ఎస్ సెక్షన్లు, ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు






**శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ జన్మదినం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదానం శిబిరంలో తాజా మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి ఆరెకపూడి గాంధీ కొండా విజయ్ కుమార్ ను శాలువాలతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం రక్తదానం శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంస పత్రాలు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ జన్మదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, కొండా విజయ్ సామాజిక బాధ్యత తో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు అని, సమాజ హితం ఆయన చేసే సేవలు అభినందనీయం అని పిఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు. కొండా విజయ్ జన్మదినం ను పురస్కరించుకొని మెగా రక్తదానం శిబిరం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. రక్తదానం శిబిరంలో సుమారుగా 115 మంది రక్తదానం చేయడం గొప్ప విషయం అని , రక్తదానం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియచేస్తున్నాను అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు. అన్ని దానంల కన్నా రక్తదానం చాలా గొప్పది అని రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి, రక్తదానం చేయడం ద్వారా మనం సాటి మనిషి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రక్తదానం చేయాలని ,ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చు అని ఎమ్మెల్యే చైర్మన్ గాంధీ తెలియచేశారు. ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చన్నారు. రక్త దానంపై అపోహలు వీడాలనీ పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,అబిమానులు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్య భవన శంకుస్థాపనను విజయవంతం చేయాలి

**- సిద్దిపేట ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు గంప రవి గుప్తా**



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్)**తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యుల చిరకాల ఆకాంక్ష అయిన ఆర్యవైశ్య భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు గంప రవి గుప్తా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గంప రవి గుప్తా మాట్లాడుతూ హైదరాబాద్లోని ఉప్పల్ బాగాయత్లో ఆర్యవైశ్య భవన నిర్మాణానికి ప్రభుత్వం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ నెల 13న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా భవన నిర్మాణానికి శంకుస్థాపన జరగనుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సిద్దిపేట జిల్లా నుంచి ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఆర్యవైశ్యుల ఐక్యతను చాటేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా, పట్టణ స్థాయిలోని సంఘాల నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, యువత, సభ్యులు సమన్వయంతో పనిచేసి అధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని సూచించారు. శంకుస్థాపన కార్యక్రమంతో పాటు శ్రీనివాస కల్యాణం, ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు ఆధ్యాత్మికతతో పాటు ఆర్యవైశ్యుల మధ్య స్నేహభావం, ఐక్యత, ఆత్మీయతను మరింత పెంపొందించేలా ఉంటాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఆర్యవైశ్య భవనం సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వేదికగా నిలుస్తుందని గంప రవి గుప్తా అన్నారు. రాష్ట్రంలోని ఆర్యవైశ్యులందరికీ ఉపయోగపడేలా భవన నిర్మాణం జరగడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ చారిత్రక కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్యుల భాగస్వామ్యం స్పష్టంగా కనిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

**- భూ వివాదమే హత్యకు కారణం**

**- వివరాలు వెల్లడించిన నాగారం సర్కిల్ సీఐ**



**సూర్యాపేట జిల్లా /నాగారం ప్రజా దర్బార్ (సెప్టెంబర్ 12)**మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామ శివారులోని ఎస్ఆర్ఎస్పీ కాలువ సమీపంలో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు నాగారం సర్కిల్ సిఐ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరుల సమావేశంలో హత్య కేసు వివరాలను వెల్లడించారు. డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బయ్యం యాకస్వామి(43)ని ఇంటి, భూ వివాదం నేపథ్యంలో ఈనెల--9వ తేదిన బయ్యం నవీన్ గొడ్డలితో యాకస్వామిపై దాడి చేయడంతో తలకు బలమైన గాయమై మృతిచెందాడు. కేసు దర్యాప్తులో లభించిన ప్రాథమిక ఆధారాలతో ఏ--1 బయ్యం నవీన్ తండ్రి అర్వపల్లి, ఏ--2 బయ్యం అర్వపల్లి తండ్రి చిన్న నర్సయ్య, ఏ--3 బయ్యం ధనమ్మ భర్త అర్వపల్లిలు ముగ్గురు కలిసి మృతుడు యాకస్వామిపై దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో లభించిన ప్రాథమిక ఆధారాలతో వారిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. సంఘటన కు సంబంధించిన ఆధారాలను సేకరించడంతో పాటు, సంఘటనా స్థల పరిశీలన, పంచనామా, పోస్టుమార్టం తదితర చట్టపరమైన ప్రక్రియలను చేపట్టినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. నేరానికి పాల్పడిన వారిని చట్టం నుంచి తప్పించుకోనివ్వకుండా, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ చిరంజీవి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి జీవితం త్యాగాలమయం: జూలకంటి




**మిర్యాలగూడ సెప్టెంబర్ 12 ప్రజా దర్బార్:–** మానవ జాతి బానిసత్వం నుండి పెట్టుబడిదారీ కబంధహస్తాల నుండి విముక్తి చెందాలని అందుకు మార్క్సిజమే ద హోదా కారి అని నమ్మిన ప్రపంచ మేధావి సీతారాం ఏచూరి జీవితం త్యాగాల మాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ...సోషలిజమే మానవాళి విముక్తికి దోహదకారి అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకున్న ప్రపంచం మెచ్చిన కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి అని సీపీఐ(ఎం) రాష్ట్రఅన్నారు. దేశంలో మతోన్మాద శక్తులు పెరగకుండా లౌకిక తత్వానికి హాని కలగకుండా పోరాటాలకు ఆయన రూపకల్పన చేశారని తెలిపారు. పార్లమెంట్లో సభ్యుడుగా ఎన్నికై ప్రజావాణిని వినిపించిన గొప్ప నాయకుడని అన్నారు.నేటి పాలకులు ఆయన రూపొందించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ఎండగట్టాలని వారు కోరారు. కమ్యూనిస్టు పార్టీ నుండి దేశ ప్రతినిధిగా అనేక అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని కమ్యూనిజం విశిష్టతను ప్రపంచానికి చాటాడని ఆయన తెలిపారు. పార్లమెంట్లో ఏ చూరి ఉండాలని అందుకు తమ పార్టీ నుండి ఎన్నిక చేస్తావని కాంగ్రెస్ అధిష్టానం చెప్పినప్పటికీ దాన్ని త్రుణప్రాయంగా భావించి వదిలివేసిన మహా వ్యక్తి అని ఆయన వివరించారు. వర్తమాన పరిస్థితులను ఆకలింపు చేసుకొని వాటికి తగ్గట్టుగా ఉద్యమాలు చేపట్టడం జరిగిందని ఆయన బాటలో కార్యకర్తలు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బి కార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లివెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రవి నాయక్, పట్టణ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి ,భావండ్ల పాండు, సిఐయు టి తిరుపతి రామ్మూర్తి ,సిపిఎం నాయకులు జీవీ రెడ్డి, రమేష్ ,రామకృష్ణ, టాప్రా నాయకులు కేశవులు రెడ్డి, ల్యాబ్ సిఐటి నాయకులు శ్రీనివాసరావు, వేణు ,బుడిగ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**- కోదాడ రూరల్ ఎస్ఐ షేక్ యాకూబ్**



**సూర్యాపేట జిల్లా/కోదాడ/సెప్టెంబర్12(ప్రజాదర్బార్):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోదాడ రూరల్ ఎస్ఐ షేక్ యాకూబ్ మండపాల నిర్వాహకులకు సూచించారు.శనివారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో నిర్వహించిన అవగాహన సదస్సులో పోలీస్ శాఖ నిబంధనలు, భద్రతా చర్యలపై ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీస్, విద్యుత్, రెవెన్యూ శాఖల నుండి ముందస్తు అనుమతులు ఖచ్చితంగా తీసుకోవాలి. మండపాల వద్ద ఎల్లప్పుడూ ఇద్దరి నుండి ముగ్గురు కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలి. రాత్రి వేళల్లో ప్రత్యేక పహారా ఏర్పాటు చేసుకోవడంతో పాటు సీసీ కెమెరాలు అమర్చాలి. అనుమతించిన సమయాల్లో మాత్రమే పరిమిత శబ్దంతో లౌడ్ స్పీకర్లు వాడాలి. అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి .శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఉత్సవాలు సజావుగా సాగేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

# పెండింగ్ కేసులను లోక్ అదాలత్ పరిష్కరించుకోవాలి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 12 ప్రజా దర్బార్:–**దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులను ఇరువర్గాలు రాజీ చేసుకుని లోక్ అదాలత్ పరిష్కరించుకోవాలని ఐదో అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కెవి.చంద్రశేఖరరావు కోరారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ఆయన ప్రారంభించి మాట్లాడుతూ సత్వర న్యాయం కోసం లోక్ అదాలత్ ను ఆశ్రాయించాలని కోరారు. కక్షిదారులు, ఫిర్యాధిలు పరస్పర అవగాహన, రాజీ పడి కేసులను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఐదు కోర్ధులలో జరిగిన అదాలత్ లో సుమారు 573 కేసులు పరిష్కరించారు. అదేవిధంగా బ్యాంకులు, భీమా కంపెనీలు ఫిర్యాదిలకు 86,11,500రూపాయలు పరిహారం చెల్లించేలా పరిష్కారం చేశారు. వేములపల్లికి చెందిన వసంత అనే మహిళా తన భర్త రోడ్డు ప్రమాదంలో చనిపోగా భీమా కంపెనీపై రూ. 20లక్షలు చెల్లించాలని కేసు వేయగా కంపెనీ రాజీకి వచ్చి రూ. 16.50లక్షలు చెల్లించేందుకు లోక్ అదాలత్ లో రాజీకి వచ్చింది. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం.అర్జున్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.లావణ్యరాణి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య ఉపాధ్యక్షుడు ఈసరం కరుణాకర్, సంయుక్త కార్యదర్శి రాయారపు భాస్కర్ పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

**- డీజే సౌండ్‌కు అనుమతి లేదు.. అశ్లీల నృత్యాలు, పాటలు నిర్వహిస్తే చర్యలు.ఎస్సై తేజస్విని**



సూర్యాపేట జిల్లా/నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్; వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా మండపాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని నడిగూడెం ఎస్సై తేజస్విని సూచించారు. శనివారం ఆమె మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వహణకు సంబంధించి ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల అనుమతి పొందిన అనంతరం మాత్రమే ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు.వినాయక మండపాల వద్ద డీజే సౌండ్‌కు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే అశ్లీల నృత్యాలు, పాటలు నిర్వహించరాదని హెచ్చరించారు. మండపాల వద్ద గొడవలు కొట్లాటలు జరిగితే బాధ్యత కమిటీ సభ్యులదేనని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తేజస్విని తెలిపారు.

# మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగపరచుకోవాలి

**- కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు**



**సూర్యాపేట జిల్లా /కోదాడ సెప్టెంబర్12( ప్రజాదర్బార్):** కోదాడ నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 19న కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి స్కూల్‌లో భారీ "మెగా జాబ్‌మేళా" నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు వెల్లడించారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో ఈ కొలువుల జాతరను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే పేరుగాంచిన సుమారు 200 నుండి 250 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ మేళాకు హాజరై అభ్యర్థులకు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.?ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, డిగ్రీ, ఐటీఐ తో పాటు ఇతర అర్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని?సద్వినియోగం చేసుకోవాలన్నారు.నిరుద్యోగ యువత ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఈ జాబ్‌మేళాకు హాజరై తమ ప్రతిభను చాటుకుని, ఉపాధి పొంది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని రావెళ్ల కృష్ణారావు పిలుపునిచ్చారు.?కోదాడ పట్టణ, మండల నాయకులు మరియు కార్యకర్తలు ఈ సమాచారాన్ని నియోజకవర్గంలోని నిరుద్యోగులందరికీ విస్తృతంగా చేరవేసి, అధిక సంఖ్యలో హాజరయ్యేలా చొరవ చూపాలని రావెళ్ళ కృష్ణారావు కోరారు.

# ఓటరు నోటీసులపై విచారణ



**దండేపల్లి,సెప్టెంబర్ 12(ప్రజా దర్బార్) :** దండేపల్లి మండలంతాళ్ళపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లకు తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే ప్రత్యేక విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లు తీసుకొచ్చిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి, వివరాలను సరి చూశారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాగర్లమూడి ప్రసాద్, ఆర్ఐ బొద్దుల భూమన్న, సీనియర్ అసిస్టెంట్ అరుణ్, ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి, రాజుగూడ సర్పంచ్ జైనేని రాజవ్వ భీమయ్య, జీపీవో తిరుమలలతో పాటు బీఎల్ఓలు పద్మ, పుష్పలత, జ్యోతి, గ్రామస్థులు

# పచ్చదనం పెంపొందించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**అల్వాల్, సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్):** తుర్కపల్లి డివిజన్–190 విజయ విహార్ ఎన్‌క్లేవ్‌లో ఆర్‌డబ్ల్యూఏ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్, డివిజన్–190, 191 మచ్చబొల్లారం ఇన్‌చార్జ్ రాజ్ జితేందర్ నాథ్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు నరేష్ రెడ్డి, రవీందర్, ప్రసాద్, నాగరాజు, నవనీత్, వెంకటేశ్వర్లు, కృష్ణారావు, భరత్ తదితరులతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, ఆనంద్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సంపత్ యాదవ్, శ్రీనివాస్, అలోక్ రెడ్డి, సాయి కిరణ్, సందీప్, వెంకటేష్, రఘు, దేవ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహితంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి



**అల్వాల్, సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్):** వినాయక నవరాత్రి ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలని సామాజిక సేవకుడు, పర్యావరణ ప్రేమికుడు భోగ విష్ణుమూర్తి సూచించారు. శనివారం అల్వాల్‌లోని శ్రీ స్వయంభు ఆంజనేయ ఆలయంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్ట సంచులు, ప్లాస్టిక్ గ్లాసులకు బదులుగా స్టీల్ గ్లాసులు, అన్నదానంలో ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్లు ఉపయోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. అదేవిధంగా వివిధ హనుమాన్ ఆలయాలలో హనుమాన్ చాలీసా పారాయణం గావించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పూజారి దక్షిణమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి

## - జిల్లా జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సుదర్శన్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్) :**సమయం, వనరులు వృథా కాకుండా లోక్ అదాలత్‌ల ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని జిల్లా జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సుదర్శన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, సమయం మరియు వనరులు వృథా కాకుండా సివిల్ మరియు క్రిమినల్ కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్న కేసులను ఇరుపక్షాలు ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా ఇరుపక్షాల మధ్య ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా ఒకేసారి పరిష్కరించుకోవడంతో పాటు, ఇరువర్గాల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా కేసుల పరిష్కారంతో పాటు, ప్రభుత్వ శాఖల సహకారంతో అర్హులైన వారికి వివిధ సంక్షేమ, ఉపాధి మరియు శిక్షణ కార్యక్రమాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. దివ్యాంగజన్ కౌశల్ వికాస్, దివ్యాంగజన్ రోజ్‌గార్ సేతు కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతో పాటు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల సంక్షేమం మరియు పింఛన్ కోసం దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ మరియు ఆర్‌ఎస్‌ఈటిఐ ఆధ్వర్యంలో శిక్షణ, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఉపాధి శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమర్థనం ట్రస్ట్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్, వేదాస్ సొల్యూషన్స్, మెడిప్లేస్ మరియు ఆర్‌ఎస్‌ఈటిఐ సంస్థల ప్రతినిధులు పాల్గొని, మేళాకు హాజరైన 175 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, 30 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా లీడ్ బ్యాంక్ ద్వారా అర్హులైన వారికి రుణ సదుపాయాలను పొందే అవకాశాన్ని కూడా కల్పించినట్లు పేర్కొన్నారు. అనంతరం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామీణ అభివృద్ధి శాఖ, సంక్షేమ శాఖ, ఉపాధి కల్పన




శాఖ మరియు లీడ్ బ్యాంక్ స్టాళ్లను జిల్లా జడ్జి పరిశీలించారు. జిల్లా కోర్టుతో పాటు దుబ్బాక, గజ్వేల్, చేర్యాల మరియు హుస్నాబాద్ కోర్టుల్లో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాల ద్వారా మొత్తం కేసులు పరిష్కరించబడ్డాయన్నారు. ఆయా కేసుల్లో రూ. 13405000 కోట్ల మేరకు రాజీ కుదిరిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి జయ ప్రసాద్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఎన్. సంతోష్ కుమార్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎ. కుమారస్వామి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి బి. సాధన, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. తరణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సి. శారద, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సిఏఆర్. సుధీర్, జిల్లా ఉపాధి అధికారి డా. ప్రియాంక, ఆర్‌ఎస్‌ఈటిఐ డైరెక్టర్ గెము నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ బి.హరిబాబు, న్యాయవాదులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జానపద గాయని కనకవ్వకు "పొన్నం సత్తయ్య" గౌడ్ పురస్కారం..!

## - మట్టిపాటకు దక్కిన గౌరవమని కళాకారుల హర్షం



**హుస్నాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్):**ప్రముఖ జానపద గాయని గొట్టే కనకవ్వను పొన్నం సత్తయ్య గౌడ్ స్మారక జీవన సాఫల్య పురస్కారానికి ఎంపిక చేయడం మట్టిపాటకు దక్కిన అరుదైన గౌరవమని జన జాగృతి కళా సమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ పేరిట ప్రతి సంవత్సరం అందించే జీవన సాఫల్య పురస్కారానికి 2026 సంవత్సరానికి గాను హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన ప్రసిద్ధ జానపద గాయని కనకవ్వ ఎంపికైంది. ఆదివారం నాడు రవీంద్ర భారతి వేదిక మీద ప్రముఖ రాజకీయ నాయకుల చేతులమీదుగా కనుకవ్వ పురస్కారం అందుకోనున్నారు. కాగా ఈ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా హుస్నాబాద్ కళాకారులు ముక్కెర సంపత్ కుమార్ తో పాటు తిప్పర్తి శ్రీనివాసులు, గడిపే బాలయ్యలు కనకవ్వకు శుభాకాంక్షలు, ట్రస్ట్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# కల్తీ కల్లునుఅరికట్టడంలో ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంపై

## - మండల సర్పంచ్ లఆగ్రహం









**దోమకొండ , ( ప్రజా దర్బార్ )** కల్తీ కళ్ళు అరికట్టడంలో ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యంపై మండల సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారిని జ్యోతి అధ్యక్షతనలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు ఎజెండా అంశాలపై చర్చించారు. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని ఆయా గ్రామాల్లో కళ్ళు ముస్తేదారులు కళ్ళు దుకాణాలలో ప్రాణానికి హాని కలిగించే పదార్థాలు కలిపి అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇలాంటి కల్తీకలను అరికట్టడం లో ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని మండల సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కల్తీకల్లు కోసం యువత ఉదయం నుంచి రాత్రి వరకు పరుగులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ సభ్యుల సమావేశంలో అన్ని గ్రామాల సర్పంచులు కల్తీకల్లు పై సంబంధిత అధికారులపై విరుచుకు పడ్డారు. కల్తీ కళ్ళు త్రాగి ఎంతో మంది అనారోగ్యాల పాలవుతున్నారని ఈ విషయంలో పై అధికారులు వెంటనే కల్తీ నిరోధానికి చర్యలు తీసుకుని ఎడల పై అధికారుల దృష్టికి తీసుకు పోవాలని సర్పంచ్లు అధికారులకు సూచించారు. కల్తీ కళ్ళు నిరోధించడం కోసం సంబంధిత మండల జిల్లా అధికారులకు సూచించనున్నట్లు మండల ప్రత్యేక అధికారిని జ్యోతి ఈ సందర్భంగా తెలిపారు. మిషన్ భగీరథ పలు సమస్యలపై శ్రద్ధ చూపాలని దోమకొండ గ్రామ సర్పంచ్ ఐరేనీ నరసయ్య సంబంధిత అధికారిని కోరారు. గ్రామాలలో ఏ సమస్యలు చెప్పిన ఆయా శాఖా అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని సంగమేశ్వర సర్పంచ్ .లోయపల్లి శ్రీనివాస్ రావు అంచనూర్ సర్పంచ్ నరేష్ తదితర సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారూ. విష జ్వరాల నివారణ కు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని పై అధికారులకు విన్నవించి మందులను తెప్పించి ఆ వ్యాధి విస్తరించకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచ్లు అధికారులను కోరారు. గ్రామాభివృద్ధి పనులకు చెల్లింపుల విషయంలో ఇబ్బంది అవుతుంది కావున మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్ లకు ఉన్న చెక్ పవర్ ను తొలగించుమని మండల ప్రత్యేక అధికారికి గ్రామ సర్పంచులు వినతి పత్రం అందజేశారు. ఈ మండల సమావేశంలో అన్ని గ్రామాల సర్పంచులు తహసిల్దార్ స్వప్న ఎంపీడీవో మధురిమ మండల స్థాయి ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్, హైటెక్ సిటీ డివిజన్లలో...

## - రూ.1.53 కోట్ల అంచనాతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పలు అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం చుట్టారు. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, ఉమ్మడి కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులు, ప్రజలు, కార్యకర్తలు, అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. నూతన అంజయ్య నగర్ డివిజన్‌లోని అంజయ్య నగర్ కాలనీలో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు రూ. 1.53 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే నూతన హైటెక్ సిటీ డివిజన్ పరిధిలోని మాదాపూర్ డాక్టర్స్ కాలనీలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం, వరద నీటి కాలువ (స్టామ్ వాటర్ డ్రైన్) పనులకు రూ. 27 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, రహదారులు, డ్రైనేజీ, వరద నీటి కాలువలు, ఇతర ప్రజా అవసరాల పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, కాలనీల అభివృద్ధికి అవసరమైన పనులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీతో బాటుగా మాజీ కార్పొరేటర్లు షేక్ హమీద్ పటేల్, ఉప్పలపాటి శ్రీకాంత్, నీలం రవీందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఊట్ల దశరథ్, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, మోడల నరసింహా సాగర్, ఆంజనేయులు సాగర్, షేక్ చాంద్ పాషా, ముత్తోజు విక్రమ్ చారీ, కే. శ్రీను సాగర్, మొగుల స్వామి సాగర్, గువ్వల రమేష్, రవి శంకర్ నాయక్, షేక్ జుబెర్, ఏండి ఘోస్, కాలే బసవరాజు, డి. తిరుపతయ్య సాగర్, కే. కృష్ణ సాగర్, జీ. రవీందర్ సాగర్, డి. చెన్నయ్య సాగర్, అంజాద్, పంతం గణపతి, బుడుగు తిరుపతి రెడ్డి, తిరుపతి యాదవ్, లక్ష్మి బాయి, యాదయ్య గౌడ్, వెంకటేష్, రమేష్, దిలీప్, షేక్ ఖాజా, గోవర్ధన్ ముదిరాజ్, ఏం పరశురామ్, జీ. తిరుపతయ్య , అర్బాజ్ ఖాన్, ఏం వెంకటేష్ సాగర్, మురళి సాగర్, రాజు సాగర్, జీ. యాదమ్మ, కార్తీక్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి కాలనీలో నూతన వినాయక మండపం ప్రారంభం..

## - సొంత నిధులతో మండపాన్ని నిర్మించిన మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్



**మేడిపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్) :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్ క్రాంతి కాలనీలో శ్రీ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వినాయక మండపాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తన సొంత నిధులతో ఈ మండపాన్ని నిర్మించి కాలనీ ప్రజలకు అంకితం చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ మండప ప్రారంభోత్సవం భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుర్రి శివశంకర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం వారు వినాయకుడికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కాలనీ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావం,సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కాలనీలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలతో మండపాన్ని నిర్మించినట్లు తెలిపారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు సమాజంలో సాంస్కృతిక విలువలను పెంపొందించే వేడుకలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించి గణనాథుడి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కుర్రి శివశంకర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ సహకరిస్తామని తెలిపారు. అనంతరం కాలనీ వాసులు శ్రీ గణేష్ అసోసియేషన్ సభ్యులు మండప నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించి,సొంత నిధులతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టిన కొత్త స్రవంతి కిషోర్ గౌడ్‌కు ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మండప నిర్మాణం వల్ల ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించుకునే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ,మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సాత్నాల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిరసన





**బేల, ప్రజాదర్బార్(సాత్నాల) సెప్టెంబర్12**టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ ఉ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆదేశాల మేరకు సత్నాల మండల కేంద్రంలో తెలంగాణ శాసన సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్సీ తాత మధు దళితుల ఆత్మ గౌరవంను కించపరచడం వంటి వాక్యాలను ఖండిస్తూ సత్నాల మండల కేంద్రంలో నిరసన తెలుపుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, సోయం అవినాష్, పెందుర్ మోహన్ మండల అధ్యక్షుడు బాపురావు సర్పంచ్ లు వేణుగోపాల్ రెడ్డి, ఇస్త్రారీ మాజీ ఎంపీటీసీ భూమన్న ఉప సర్పంచ్లు గౌతమ్ రెడ్డి ,సోయం తులసీరాం నౌషిర్ పార్టీ కార్యకర్తలు విఠల్ శంకర్ నరేష్ దినేశ్ తదితరులు పాల్గొనారు.

# దక్షిణ తెలంగాణ అవమానిస్తే సహించం కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఆమనగల్ సెప్టెంబర్ 12 ప్రజా దర్బార్**తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ఫ్యూర్ సిటీ పైన అవగాహన లోపం ఇష్టానుసారంగా మాట్లాడడం అసెంబ్లీలో ముందర నగ్న ప్రదర్శన చేసిన కేటీఆర్ హరీష్ రావు మీరు పరిపాలించినప్పుడు మీరే మీరేం చేశారుపట్టణ అధ్యక్షులు ఆవారీ శివలింగం. ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీశారు నిరుద్యోగులకు ఆర్టీసీ కార్మికులను నానా ఇబ్బందులు పెట్టి వారి జీవితాలను నాశనం చేసినటువంటి నాయకులు మీరు అటువంటివారు ఫ్యూచర్ సిటీ చేస్తున్నటువంటి మా రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజా పాలనలో అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక నానా ఇబ్బందులు చేస్తున్నారని కావాలి శివలింగం ఆరోపించారు కార్యక్రమంలో అనంతరం కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దావ ధనుంజయ. ఎంగలి ప్రసాద్. గాజుల సురేష్. సండే సాయి కొండల్



రెడ్డి సురేష్ ఎన్ ఎస్ సి ఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్ ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# లక్కాకులమ్మ అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి..!

## - మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు, భూక్య సరోజన

**హుస్నాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజాదర్బార్):**హుస్నాబాద్ నియోజకవర్గంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామ పరిధిలో గల దట్టమైన కొండలలో కొలువుదీరిన శ్రీ లక్కాకులమ్మ అమ్మవారిని శనివారం కాంగ్రెస్ పార్టీగిరిజన నాయకురాలు హుస్నాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు భూక్య సరోజన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్కాకులమ్మ అమ్మవారు ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడ పూజలు అందుకుంటుందని, ప్రతి శ్రావణ మాసంలో జరిగే ఈ మూడు రోజుల జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకుంటారని అమ్మవారి దయ కృపతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉండాలని సమృద్ధిగా పంటలు పండాలని అమ్మవారు దీవించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాలోతు



రామచందర్ నాయక్, గిరిజన నాయకులు, రాజు నాయక్, మోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderbad 39, Published From H.No.2 10 27/1, Main Road, Uppal, Hyderabad 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040 27201814, Cell: 9440391525, E mail :prajadarbar94@gmail.com